APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

మత్తుపదార్థాల వ్యసనాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం



2లో..

## వనం నుంచి జనంలోకి

ఆశన్న సహా 208 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లో చరిత్రాత్మక ఘట్టం



2లో..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శనివారం, 18 అక్టోబర్ 2025, | సంపుటి : 17 | సంచిక : 51 | పేజీలు 12 | వెల : 5/-

# ఎన్నికలపై నిర్ణయమేమిటో చెప్పండి

## ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్‌ల జీవో అమలును నిలిపివేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఏం నిర్ణయం తీసుకున్నారో చెప్పాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మౌఖిక ఆదేశాలిచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివరాలు సమర్పించడానికి ఎన్నికల సంఘం, ప్రభుత్వం గడువు కోరడంతో విచారణను నవంబరు 3వ తేదీకి వాయిదా వేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను నిలిపివేస్తూ ఈ నెల 9న ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ న్యాయవాది ఆర్.సురేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినందున ఇందులో ప్రత్యేకంగా ఆదేశాలు అవసరంలేదని, అంతేగాకుండా ఎన్నికలకు ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పినట్లు పత్రికల్లో చదివామంది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాలు చేయలేదని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేశామన్నారు. బీసీలకు కేటాయించిన అదనపు సీట్లను ఓపెన్ కేటగిరీకి కేటాయించి ఎన్నికలు నిర్వహించేలా -మిగతా 2లో

## తెలంగాణలో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్

హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17: తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్మాణ సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ ఈ నోటిఫికేషన్ ఇచ్చింది. 30 నెలల్లో రోడ్లు నిర్మించి 15 ఏళ్లు నిర్వహించాలని అందులో వెల్లడించారు. మొదటి విడతలో రూ.6,294 కోట్ల ఖర్చుతో 2,162 రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. 17 ప్యాకేజీల్లో 7,449 కిలోమీటర్ల రోడ్లను పంచాయతీరాజ్ శాఖ నిర్మించనుంది.

## విమానాశ్రయం కోసం రూ.90 కోట్ల నిధులు

హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17: తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్మాణ సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ ఈ నోటిఫికేషన్ ఇచ్చింది. 30 నెలల్లో రోడ్లు నిర్మించి 15 ఏళ్లు నిర్వహించాలని అందులో వెల్లడించారు. మొదటి విడతలో రూ.6,294 కోట్ల ఖర్చుతో 2,162 రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. 17 ప్యాకేజీల్లో 7,449 కిలోమీటర్ల రోడ్లను పంచాయతీరాజ్ శాఖ నిర్మించనుంది.



## నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్

### అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా,విద్యార్థి సంఘాలు, సంస్థల మద్దతు

### అత్యవసర సర్వీసులకు మినహాయింపు

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీ ఐకాస పిలుపునిచ్చింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాలని సూచిం చింది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడె మోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమ హానాడు, ఆది వాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించగా.. మేధా వులు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ బస్సులు బయటకు రానీయకుండా నిలువ రించడం, -మిగతా 2లో

## ఆ రెండు పార్టీలు ఎంఐఎం నుంచే రాజకీయ పాఠాలు నేర్చుకుంటున్నాయి

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తుకుంటున్నట్లు పైకి కనిపించినా.. ఆ రెండు పార్టీలు ఎంఐఎం నుంచే రాజకీయ పాఠాలు నేర్చుకుంటున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ భాజపా-ఎంఐఎం ఒక్కటేనని ఆరోపించారని, మరి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓవైసీ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు పలకడంపై ఆయన ఎలా స్పందిస్తారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విజయం భాజపాదేనని, ప్రజలు ఓటుతో మిగతా పార్టీలకు బుద్ధి చెబుతారని శుక్రవారం సంజయ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



## భాజపా నేతలు దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి

### భట్టి విక్రమార్క



**ఖమ్మం,నీలగిరి వార్త అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఖమ్మంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు.



## నర్సరీ నుంచి 4వ తరగతి వరకు కొత్త పాఠశాలలు

### వాటిలో పాలు, అల్పాహారం అందించేలా ప్రణాళికలు వచ్చే ఏడాదికి సిద్ధం చేయాలి: సీఎం

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** నర్సరీ నుంచి 4వ తరగతి వరకు మరింత నాణ్యమైన విద్యను అందించేలా నూతన పాఠశా లలను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వాటిల్లో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు ఉండాలని, చిన్నారులకు పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. తన నివాసంలో ఆయన శుక్రవారం రాత్రి విద్యాశాఖపై సమీక్షించారు. ఈ కొత్త పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సర్కారు బడుల్లో మెరుగైన వసతుల



## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ జమ..

హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17: సింగరేణి కార్మికులకు ప్రభుత్వం ఇటీవల దీపావళి బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డు కింద కేంద్రం ఈ బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ పీఎల్‌ఆర్ కింద ఒక్కో కార్మికుడికి రూ. 1.03 లక్షల చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపింది. అయితే ఈ డబ్బులు శుక్రవారం (అక్టోబర్ 17) అకౌంట్లలో జమ కానున్నాయి. ఇటీవలే సింగరేణి కార్మికులకు దసరా కానుక ఇచ్చింది. దీంతో ఒకే నెలలో సింగరేణి కార్మికులు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం పొందినట్లైంది. తాజాగా ఈ దీపావళి బోనస్‌తో రిలీజ్ కావడంతో వారి ఆనందం రెట్టింపు అయింది.

రూ.9,250 అదనం..:సంస్థ లాభాల్లో వాటాను కార్మికులకు పంచడం ద్వారా వారి కృషికి గుర్తింపు ఇవ్వడం ఈ బోనస్ ముఖ్య ఉద్దేశం. గత కొన్నేళ్లుగా సింగరేణి సంస్థ రికార్డు స్థాయిలో లాభాలను సాధిస్తోంది. దీంతో కార్మికులకు కూడా అదే స్థాయిలో ప్రయోజనాలు అందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కోల్ ఇండియా ప్రతి ఏటా ఉద్యోగులకు పీఎల్‌ఆర్ బోనస్ ప్రకటిస్తోంది. గతేడాది రూ.93,750 బోనస్ ఇచ్చింది. ఈ సారి రూ. 9,250 పెంచి మొత్తం రూ. 1.03 లక్షలు బోనస్ ప్రకటించింది. కోల్ ఇండియా చరిత్రలో..



కార్మికులకు కార్మికులకు ఇంత పెద్ద మొత్తంలో బోనస్ అందడం ఇదే మొదటిసారి. 2010-2111 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా కార్మికులు రూ. 21,000 బోనస్‌ను అందుకున్నారు. అది క్రమాంగా పెరుగుతూ ఈసారి రూ. లక్ష దాటింది. సింగరేణి మినహా.. ఈ పీఎల్‌ఆర్ బోనస్ కోల్ ఇండియా కార్మికులకు సెప్టెంబర్‌లోనే అందింది.

## ఏం సాధించారని విజయోత్సవాలు?

### 6 గ్యారంటీల్లో ఒక్కటీ అమలు చేయనందుకా?

### మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం సాధించారని విజయోత్స వాలు నిర్వహించాలనుకుంటున్నారని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నిం చారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఒక్కటీ అమలు చేయనందుకా? అని ఆయన విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "డిసెంబరు 1 నుంచి 9 వరకు విజయోత్సవాలు చేస్తారట. ఈ ప్రభుత్వం వచ్చాక.. కొత్తగా ఒక్క పని చేయలేదు. పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, గొర్రెల పంపిణీ వంటి పథకాలను నిలిపివేశారు. మరెందుకు విజయోత్సవాలు? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? అన్ని పంటలకు బోనస్ అని, సన్న -మిగతా 2లో

## నర్సరీ నుంచి 4వ తరగతి వరకు
# కొత్త పాఠశాలలు

-మొదటి పేజీ తరువాయి

కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తొలిదశలో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని సూచించారు. ఆట స్థలం, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని, అందుకు విద్యాశాఖ పరిధిలోని స్థలాలను గుర్తించాలన్నారు. సరైన సౌకర్యాలు లేని బడులను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. సమావేశంలో సలహాదారులు కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# 'పీఎం జన్‌మన్' అమలులో తెలంగాణకు మూడో ర్యాంకు

## అవార్డు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



**దిల్లీ,నీలగిరి వార్త అక్టోబర్ 17:** ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) అమలులో తెలంగాణ జాతీయస్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. ఇందుకు సంబంధించిన అవార్డును శుక్రవారం ఇక్కడి విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన 'ఆది కర్మయోగి అభియాన్' జాతీయ సదస్సులో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా తెలంగాణ ప్రభుత్వం తరఫున జాతీయ వ్యవహారాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ అందుకున్నారు. దుర్బల గిరిజన సమూహాల (పీవీటీజీ) సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం 2023 నవంబరులో ఈ పథకం ప్రవేశపెట్టింది. దీని కింద గిరిజనులు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, జీవనోపాధుల మెరుగుదల కార్యక్రమాలు చేపట్టినందుకు తెలంగాణకు ఈ అవార్డు దక్కింది. ఇదే కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పీవీ పద్మ.. రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. ఆది కర్మయోగి అభియాన్ అమలులో ఆదిలాబాద్, నల్గొండ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు, ధర్తీ ఆబా జన్‌భాగీదారీ అభియాన్ అమలులో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్‌లు ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలుగా గుర్తింపు పొందాయి.

## మత్తుపదార్థాల వ్యసనాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 17:** తెలంగాణలో మత్తుపదార్థాల వ్యసనాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. దీనికోసం పోలీసు, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య, పోలీసుశాఖ ఉన్నతాధికాలతో మంత్రి సమావేశం నిర్వహించారు. తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో సంచాలకుడు సందీప్ శాండిల్య రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవడం కేవలం ప్రభుత్వంతో సాధ్యం కాదని, సమాజంలోని అన్నివర్గాలనూ ఈ పోరాటంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. ఎర్రగడ్డలోని మానసిక వైద్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో డీఎడిక్షన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, న్యాయశాఖ అదనపు కార్యదర్శి సునీత, డీఎంఈ నరేంద్ర కుమార్, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, టీఏఎన్‌బీ ఎస్పీ రూపేశ్, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయ సూపరింటెండెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు.. ముగ్గురు పిల్లలున్నా అర్హులే..

**తెలంగాణ:** రాష్ట్రంలోని ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక రాజకీయాలలో కీలకమైన మార్పులను తీసుకువస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించిన మంత్రివర్గ సమావేశం సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిలో సంస్కరణలు చేయడంతో పాటు.. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, నగర అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించారు.

**స్థానిక ఎన్నికల నిబంధనల్లో సడలింపు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి అనర్హులు అనే నిబంధన తొలగించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిబంధనను తొలగించి చట్టాన్ని మార్చేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఈ తాజా నిర్ణయం వల్ల ఇకపై తెలంగాణ రాష్ట్రంలోని ముగ్గురు సంతానం కలిగిన వ్యక్తులు సైతం పంచాయతీలు, మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు కానున్నారు.సంవత్సరాలుగా ఈ నిబంధన వల్ల పోటీ చేయలేకపోయిన చాలా మంది అభ్యర్థులు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్కరణ ద్వారా రాజకీయ భాగస్వామ్యం మరింత విస్తృతం అవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలకమైన మరికొన్ని అంశాలను వివరించారు. రాష్ట్రంలో వరి రికార్డు స్థాయిలో సాగు అయినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ పథకం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.




# నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్

-మొదటి పేజీ తరువాయి

డిపోల ముందు ధర్నాలు, జాతీయ రహదారుల దిగ్బంధం, టోల్‌ప్లాజాల వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ఐకాస తెలిపింది. దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలవారంతా బంద్‌లో పాల్గొని మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరింది. బీసీల ఆకాంక్ష దిల్లీకి వినిపించేలా బంద్ నిర్వహిస్తామని ఐకాస ప్రతినిధులు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేయాలని కోరారు. అయితే, ఈ బంద్ నుంచి అంబులెన్సులు, ఆసుపత్రులు, ఇతర అత్యవసర సర్వీసులకు మినహాయింపు ఉంటుందని చెప్పారు. బంద్‌ను విజయవంతం చేయాలని.. బీసీ మేధావులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ నిరసన తెలపాలని ఐకాస వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. కొన్ని విద్యాసంస్థలు బంద్ నేపథ్యంలో ముందస్తుగా సెలవు ప్రకటించాయి.

**అందరూ సహకరించాలి: ఆర్.కృష్ణయ్య**

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: 'బీసీల న్యాయమైన ఆకాంక్షలకు ఏర్పడ్డ అడ్డంకులను నిరసిస్తూ శనివారం రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నాం. ఇది ఎవ్వరికీ వ్యతిరేకం కాదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బంద్ ప్రశాంత వాతావరణంలో విజయవంతమయ్యేందుకు విద్యా, వాణిజ్య, వ్యాపార సంస్థలు సహకరించాలి. ఒక్క మెడికల్ షాపులు మినహా మరేవీ తెరవొద్దు' అని బీసీ ఐకాస ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. పోలీసు అధికారులు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. శుక్రవారం బీసీ ఐకాస వైస్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని, సమన్వయకర్త గుజ్జ కృష్ణల అధ్యక్షతన బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బంద్ చేపడుతున్నామని తెలిపారు.

# ఎన్నికలపై నిర్ణయమేమిటో చెప్పండి

-మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని సుప్రీంకోర్టు కొట్టివేసిందే గానీ ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్‌ల అమలుపై స్టే ఉన్నందున ఎన్నికలు నిర్వహించాలంటే స్థానిక సంస్థల రిజర్వేషన్‌లలో మార్పులు ఉంటాయన్నారు. స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్‌లను కేటాయించాల్సింది ప్రభుత్వమేనని అందువల్ల ఆ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. సమగ్ర వివరాలు తెలియజేయడానికి గడువు కావాలని కోరడంతో ధర్మాసనం అనుమతిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఏం సాధించారని విజయోత్సవాలు?

-మొదటి పేజీ తరువాయి

ధాన్యానికే పరిమితం చేసినందుకా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా? మహాలక్ష్మి పేరిట నెలకు రూ.2,500 ఇస్తామని, ఇప్పటికీ అమలు చేయనందుకా? ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వనందుకా? అవ్వాతాతలకు పింఛన్లు పెంచనందుకా?" అని హరీశ్‌రావు నిలదీశారు. క్యాబినెట్‌లో మంత్రులు వర్గాలుగా చీలిపోయారని, ఒకరంటే ఒకరికి పడకుండా కమీషన్లు, కాంట్రాక్టుల కోసం పంచాయితీలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే.. 2024-25లో కేవలం 2,049 పరిశ్రమలు, రూ.50 వేల కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని, గత ఎనిమిదేళ్లలో ఇవే అతి తక్కువ పెట్టుబడులని ఆయన విమర్శించారు.

# రూ.15,600 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాలు




**తెలంగాణ:** సర్కార్.. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో కలిపి మొత్తం 78 చోట్ల యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్సులు నిర్మించాలని నిర్ణయించు కుంది. దీనిలో భాగంగా ఒక్కో కాంప్లె క్సుకు రూ.200 కోట్లు చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు గురువారం నాటి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీని కోసం భారీ స్థాయి లో నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీనిలో భాగంగానే 78 యంగ్ ఇండియా గురు కులాల్లో ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు కేటాయించనుంది. ఆర్థికశాఖ ఇప్పటికే యంగ్ ఇండియా గురకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనగా 2025-26 విద్యా సంవత్సరం నాటికి 100 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారం భించాలనే నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పోయిన సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించగా.. ఈ విద్యా సంవత్సరం లో మరో 210 పాఠశాలలకు విస్తరించారు.దీంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పూర్వ ప్రాథమిక పాఠశాలల సంఖ్య 460కి చేరుకుంది. వీటికి అదనంగా పీఎంశ్రీ కింద మరో 112 పాఠశాలలు కూడా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడా నికి ఆసక్తి చూపుతున్నారు.ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల బాల్యదశ విద్యకు బలమైన పునాదులు పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాఠశాలల వల్ల.. ప్రస్తుతం రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక, ప్రాథ మిక తరగతుల్లో.. విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందంటున్నారు అధికారులు.

# వనం నుంచి జనంలోకి

## ఆశన్న సహా 208 మంది మావోయిస్టుల లొంగుబాటు

### ఛత్తీస్‌గఢ్‌లో చరిత్రాత్మక ఘట్టం



**నీలగిరి వార్త అక్టోబర్ 17:** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు ఎలియాస్ రూపేశ్ ఎలియాస్ ఆశన్న సహా 208 మంది ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో శుక్రవారం డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్ సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులున్నారు. 153 ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఏకే47లు 18, అండర్ బ్యారెల్ గ్రనేడ్ లాంచర్ (యూబీజీఎల్)1, ఇన్సాస్ రైఫిల్స్ 23, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) 17, కార్బన్లు 4, రైఫిల్స్ 36, ఇతర తుపాకులు కొన్ని ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ నుంచి 50 మంది ఉన్నారు. రూపేశ్‌తో పాటు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రణిత, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు భాస్కర్ ఎలియాస్ రాజ్‌మన్ మాండవి.. దన్ను వెట్టి ఎలియాస్ సంతు..రాజు సలాం, రతన్, మీనా, ప్రసాద్ వంటి అగ్రనేతలు ఉన్నారు. ఇంకా డివిజనల్ కమిటీ సభ్యులు 15 మంది, ఏరియా కమిటీ సభ్యులు 40, పార్టీ సభ్యులు 78 , పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ- రెవల్యూషనరీ పీపుల్స్ కమిటీ సభ్యులు 22 మంది ఉన్నారు. అంతకు ముందు మూడు బస్సుల్లో వచ్చిన మావోయిస్టులకు రాజ్యాంగ పుస్తకం, గులాబీ పువ్వుతో ఆహ్వానించారు. ప్రత్యేక కారులో ఆశన్న పోలీసు లైన్స్‌కు చేరుకున్నారు.

### మూడేళ్ల పాటు ఆర్థిక సాయం: సీఎం విష్ణుదేవ్‌సాయ్

లొంగిపోయిన మావోయిస్టులందరికీ ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థికసాయం అందిస్తోందని సీఎం విష్ణుదేవ్‌సాయ్ పేర్కొన్నారు. పునరావాస విధానం ద్వారా వారికి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. గౌరవప్రద జీవితం వైపుగా వెళ్లేందుకు వారికి ఇళ్లు, జీవనోపాధి కోసం భూములు ఇస్తామని చెప్పారు. మాడ్ డివిజన్ కమిటీ పూర్తిగా లొంగిపోయిందని హెూంమంత్రి విజయశర్మ ప్రకటించారు.

ఐజీ సుందర్‌రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీజీపీ మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం కావడానికి ఇదో చరిత్రాత్మక మైలురాయని చెప్పారు. ఇది అతిపెద్ద లొంగుబాటు అని పేర్కొన్నారు.

# నట్టింట్లో తల్లి మృతదేహం.. నగల కోసం కొట్లాట..



**సూర్యాపేట:** సాధారణంగా ఆడపిల్లలకు కన్నవారి మీద అభిమానం కాస్త ఎక్కువగా ఉంటుంది. పెళ్లై అత్తారింటికి వెళ్లినా సరే.. కన్న వారి కోసం ఆలోచి స్తారు. తమకు చేతనైన రీతిలో ఆదుకుంటారు. అందుకే చాలా మంది తల్లిదండ్రులు కొడుకులు లేకపోయినా బాధపడరు. ఇప్పుడు మనం చెప్పుకో బోయే మాతృమూర్తి కూడా అలానే భావించింది. ఇద్దరూ ఆడపిల్లలే జన్మించినా.. బాధపడలేదు. వారిని అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసి.. మంచి సంబంధాలు చేసి వివాహం చేసింది. ఆ తర్వాత కూడా కుమార్తెలిద్దరికి కూడా కోటి రూపాయల ఆస్తి పంచి ఇచ్చింది. మిగిలిన నగదు, బంగారాన్ని తన దగ్గర పెట్టుకుంది. ఇదిలా ఉండగా మూడు రోజుల క్రితం ఆమె చనిపోయింది. ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేయడమే కాక.. కోటి రూపాయలు ఆస్తి పంచిస్తే.. చివరకు ఆ తల్లికి అంత్యక్రియలు చేయడానికి కుమార్తెలిద్దరికి చేతులు రాలేదు. పోటీలు పెట్టుకుని తల్లి మృతదేహాన్ని మూడు రోజుల పాటు అలానే ఉంచారు. చివరకు పోలీసులు ఎంట్రీ ఇవ్వడంతో.. అంత్యక్రియలు నిర్వహించారు. ఆస్తి కోసం అమ్మని వదిలేసిన ఆ కుమార్తెల మీద గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాదకర సంఘటన సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొదిల నరసమ్మ(85)కు వెంకటమ్మ, కళమ్మ అని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త కొన్నాళ్ల క్రితమే చనిపోగా.. ఆమె ఒంటరిగా ఉండేది. ఈ క్రమంలో తన దగ్గరున్న ఆస్తిలో కుమార్తెలకు కోటి రూపాయల మేర పంచి ఇచ్చింది. మిగతా నగదు, బంగారాన్ని తన వద్దే ఉంచుకుంది. ఇదిలా ఉండగా.. కొన్ని రోజుల క్రితం నరసమ్మ అనారోగ్యం పాలైంది. ఈక్రమంలో తన దగ్గర ఉన్న డబ్బు, బంగారాన్ని చిన్న కుమార్తె కళమ్మ వద్ద దాచింది. అనారోగ్యానికి చికిత్స తీసుకుంటూ.. మూడు రోజుల క్రితం తుది శ్వాస విడిచింది. అయితే కన్నతల్లికి అంత్యక్రియలు చేయాల్సిన కుమార్తెలు.. మిగిలిన ఆస్తి కోసం ఒకరిని ఒకరు దూషించుకోవడం ప్రారంభించారు. చనిపోవడానికి ముందు తల్లి.. కళమ్మ వద్ద దాచిన మొత్తంతో అంత్యక్రియలు నిర్వహించాలని పెద్ద కుమార్తె వెంకటమ్మ భావించింది. అదే విషయాన్ని చెల్లికి చెప్పింది. కానీ కళమ్మ అందుకు ఒప్పుకోలేదు. ఎంత దారుణం అంటే తల్లి మృతదేహం వద్దకు వస్తే అంత్యక్రియల ఖర్చు భరించాల్సి వస్తుందని భావించి.. డెడ్‌బాడీ వద్దకు కూడా రాలేదు కళమ్మ.

ఇటు వెంకటమ్మ కూడా తనకేం సంబంధం లేదని వదిలేసింది. అలా అక్కాచెల్లెళ్ల గొడవ కారణంగా మూడు రోజులుగా తల్లికి అంత్యక్రియలు చేయకుండా.. ఆమె మృతదేహాన్ని ఇంటి వద్దే ఉంచారు. స్థానికులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. చివరకు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని కుమార్తెలిద్దరితో మాట్లాడి.. అంత్యక్రియలు పూర్తి చేయించారు. వీరి ప్రవర్తన చూసిన గ్రామస్తులు.. కోటి రూపాయల ఆస్తి పంచినా.. కాటికి పంపేందుకు ఖర్చు చేయడానికి వీరికి మనసు రాలేదు.. ఇలాంటి పిల్లలు ఎవరికి ఉండకూడదు అని చర్చించుకుంటున్నారు.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం 18.10.2025


## బీసీ ఉద్యమకారుల బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్ రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరసిస్తూ జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాల ఐక్యంగా అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ పత్రిక ప్రకటన తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది ఉద్యోగాలలో విద్యలో రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది దానికి సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని వారు అన్నారు ఈ సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగిందని అయితే దీనికి సంపూర్ణ సామాజిక న్యాయం జరగడం లేదన్నారు అయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనుకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి దానికి ఆయా జనాభా ప్రాతిపాదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉద్యోగాలు విద్య రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి అని ఆయన అన్నారు. 42% శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా క్రియాశీలకంగా బలపరుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏ ప్రకాష్ , జి సురేష్ ,నారాయణ ,రాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## దొంగతనం కేసు లో సంవత్సరం జైలు శిక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలో లో గత సంవత్సరం జరిగిన మూడు దొంగతనాల కు సంబంధించి దొంగ అయిన శివరాత్రి సంపత్ (36) అనే వ్యక్తి కి 1సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ వేములవాడ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీయుత ఏ. ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు వివరాలు గత సంవత్సరం చెక్కపల్లి గ్రామం లోని పెద్దమ్మ దేవాలయం వట్టెంల గ్రామం లోని పెద్దమ్మ దేవాలయం మరియు ఎల్లమ్మ దేవాలయాలలో జరిగిన దొంగతనాల కు సంబంధించి కేసులు నమోదు కాగా దర్యాప్తు లో భాగంగా శివరాత్రి సంపత్ తండ్రి కొమురయ్య, అంకుశపూర్, హుస్నాబాద్ కి చెందిన వ్యక్తి ఇట్టి దొంగతనాలు చేసినాడు అని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ ఐ మారుతీ కోర్ట్ నందు ఛార్జి షీట్ దాఖలు చేయటం జరిగింది పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.విక్రాంత్ ఇట్టి కేసు నందు సాక్షుల విచారణ చేపట్టి నిందితునికి శిక్ష పడేలా చేయటం జరిగింది. నిందితునుకి 1సంవత్సరం, 2నెలల,17రోజుల జైలు శిక్ష పడింది. ఇట్టి కేసు లో నిందితునికి శిక్ష పడటం లో సహకరించిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రమేష్ ని ఎస్ ఐ వెంకట్రాజం అభినందించారు.

## 41వ వార్డు ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చిన కాంగ్రెస్ నాయకుడు

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు,41 వార్డు ఇన్చార్జి పంపరి లక్ష్మణ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

?కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, 41వ వార్డు ఇంచార్జి చొరవతో పంచముఖి కాలనీలో కొత్త మోటార్ ఏర్పాటు 41వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పంపరి లక్ష్మన్ పంచముఖి కాలనీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణమే స్పందించారు.?కాలనీలోని బోరు మోటారు పాడైపోయిందని తెలియగానే, కాలనీవాసులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, వారు వెంటనే చొరవ తీసుకుని కొత్త మోటారు ఏర్పాటు చేయించారు. ?దీని ద్వారా కాలనీ ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించబడింది. ముఖ్య నాయకుడి ఈ సకాలంలో చేసిన సహాయానికి పంచముఖి కాలనీ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్

**ఖమ్మం నీలగిరి వార్త అక్టోబర్ 17:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాటుపడుతుందని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ అన్నారు. నేడు తలపెట్టిన బీసీల బంద్కు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందని పేర్కొన్నారు జిల్లాల్లో నేడు తలపెట్టిన బీసీ బందును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు సామాజిక.ఆర్థిక.విద్య. ఉపాధి. రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింద అని అన్నారు కేంద్రంలో బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది అని అన్నారు బీసీ వర్గీలంతా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్ కు పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు ఈ బందులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు భారీషాక్!

# ఇక డీఏ ప్రకటనలేనట్టే?

-కేంద్ర ప్రభుత్వంతో పాటు పది రాష్ట్రాలు కరువుభత్యం ప్రకటన?

- పండుగ ముందు మంత్రివర్గమీటింగ్,

- ఉద్యోగులసమస్యల ప్రకటనపై ఆశ?- ఉద్యోగులఊసేలేని దీపావళిముందు జరిగిన మంత్రివర్గ సమావేశం? - రేవంత్ రెడ్డితోతాడోపేడో?తేల్చుకునే విషయంలో ఉద్యోగులు సిద్ధం,?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరి వార్త)**



కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డీఏ పెంపుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆనందంలో మునిగారు. అనంతరం దేశంలోని దాదాపు పది రాష్ట్రాలు కరువు భత్యం ప్రకటించాయి.కేంద్ర ప్రభుత్వంతో పాటు పది రాష్ట్రాలు కరువుభత్యం ప్రకటన? ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్, చత్తీస్‌గడ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు తమ ఉద్యోగుల కు డీఏ పెంచాయి. కానీ ఏపీతోపాటు తెలంగాణ డీఏ పెంపు పై అస్సలు దృష్టి సారించలేదు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం అదొకటి ఉందనే విషయాన్ని కూడా మరచిపోయినట్టు కనిపిస్తోంది. ఎందుకంటే గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన ఒక్క అంశం కూడా చర్చించలేదు.ఉద్యోగులఊసేలేని దీపావళిముందు జరిగిన మంత్రివర్గ సమావేశం? తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కొన్ని కీలకనిర్ణయాలు తీసుకున్నారు ఈ సమావేశంలో ప్రభుత్వోద్యోగుల కు సంబంధించి చర్చ ఉంటుందని భావించారు. ఏడాదికి రెండు సార్లు డీఏ పెంచాల్సి ఉండగా వాటిపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు దేశంలోనే అత్యధికంగా ఐదు డీఏలు ఇవ్వాల్సి ఉంది. తాజాగా జూలై నెల కలిపితే మొత్తం ఆరు డీఏలు ఉద్యోగులకు ప్రకటించాలి. దసరా సందర్భంగా ఉద్యోగులకు డీఏ ఇస్తారని చర్చ జరగ్గా అలాంటి ప్రకటన ఏమీ రాలేదు. ఇప్పుడు దీపావళి పండుగ వస్తుండగా ఇప్పుడు కూడా డీఏ ఊసే లేదు.పండుగ ముందు మంత్రివర్గమీటింగ్, ఉద్యోగులసమస్యల ప్రకటనపై ఆశ?దీపావళి ముందు సమావేశమైన మంత్రివర్గం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. డీఏ పెంపు, పీఆర్సీ ప్రకటన, భారీగా బిల్లుల బకాయిలు వంటి ప్రధాన డిమాండ్లు ఉన్నాయి. వీటిపై ఇప్పటికే ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. వాటిని నెరవేరుస్తామని ప్రకటించిన ప్రభుత్వం కమిటీలు, చర్చల పేరుతో కాలయాపన చేసింది. గతంలో ఒక డీఏ మాత్రమే ప్రకటించగా ఇప్పటివరకు ఐదు డీఏలు పేరుకుపోయాయి. రేవంత్ రెడ్డితోతాడోపేడో?తేల్చుకునే విషయంలో ఉద్యోగులు సిద్ధం,?ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఉద్యోగ వర్గాలకు భారీ హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు దాటుతున్నా ఒక్కటంటే ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. చివరికీ ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని చెప్పినా మాట కూడా అమలు కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు దీపావళికి కూడా డీఏ ప్రకటించకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు రేవంత్ రెడ్డితో తాడోపేడో? తేల్చుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# కొండా సురేఖ కాంట్రవర్సీ కథ కంచికే అయిపాయ్!

సురేఖ ఎపిసోడ్ తో ఇటు రాష్ట్రంలో అటు పార్టీలో టెన్షన్ టెన్షన్?

రేవంత్ రెడ్డిని, ఆయన సోదరులను టార్గెట్ చేసిన కొండా సుస్మిత?

రోహిణ్ రెడ్డి వెనుక రేవంత్ రెడ్డి లేరా? సుస్మిత సూటి ప్రశ్న?

కాంగ్రెస్ అధిష్టానానికి కూడా సురేఖ కుమార్తె సుస్మిత షాక్!

సురేఖ ఎపిసోడ్ తో ఆలోచనలో పడ్డ కాంగ్రెస్ అధిష్టానం?

కొండా సుస్మిత వ్యాఖ్యలతో సురేఖ ఎపిసోడ్ ముగిసినట్టేనని ప్రచారం?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



తెలంగాణ రాజకీయాలలో మంత్రి కొండా సురేఖ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కొనసాగుతున్నారు. తరచూ వివాదాలలో ఉండే కొండ సురేఖ తాజాగా ఆమె దగ్గర పనిచేస్తున్న ఓ ఎస్ డి సుమంత్ తొలగింపుతో మరో వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే!ఇక సుమంత్ తొలగింపు తర్వాత జరిగిన నాటకీయ పరిణామాలు కొండా సురేఖ మంత్రి పదవి పోతుంది అన్న భావన ప్రతి ఒక్కరికి కలిగేలా చేశాయి.సురేఖ ఎపిసోడ్ తో ఇటు రాష్ట్రంలో అటు పార్టీలో టెన్షన్ టెన్షన్?హైదరాబాదులోని కొండ సురేఖ నివాసం వద్ద భద్రత ఉపసంహరించడం, హన్మకొండలోని ఆమె నివాసం వద్ద కూడా భద్రతను ఉపసంహరించి, పోలీస్ ఔట్ పోస్ట్ తీసేయడం, ఇంటి వద్దపోలీసుల పహారా వంటి ఘటనలతో పాటు, నిన్న మంత్రివర్గసమావేశంతో కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతారని అందరూ భావించారు. కానీ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఒకవేళ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తీసేస్తే ఆ తర్వాత ఏం జరుగుతుందో చెప్పకనే చెప్పారు.

**రేవంత్ రెడ్డిని, ఆయన సోదరులను టార్గెట్ చేసిన కొండా సుస్మిత?**

ఒక బీసీ మహిళా మంత్రిని రెడ్లు అందరూ కలిసి టార్గెట్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ని, వేం నరేందర్ రెడ్డి ని, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని పేర్లు చెప్పి మరి విమర్శలు గుప్పించిన సురేఖ కూతురు కొండ సుస్మిత సీఎం రేవంత్ రెడ్డి కి దగ్గరగా ఉండే రోహిణ్ రెడ్డి, సీఎం సోదరులు కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి చేస్తున్న దందాలపైన విరుచుకు పడ్డారు. మంత్రిగా పనిచేస్తున్న కొండా సురేఖకు భద్రత ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తూనే, రేవంత్ రెడ్డి సోదరులకు భద్రత అవసరమా? అంటూ నిలదీశారు.

**రోహిణ్ రెడ్డి వెనుక రేవంత్ రెడ్డి లేరా? సుస్మిత సూటి ప్రశ్న?**

డెక్కన్ సిమెంట్స్ కోసం మాట్లాడడానికి వచ్చిన వారిని బెదిరించినట్టు చెబుతున్న వార్తలలో ఉన్న రోహిణ్ రెడ్డి వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తల్లి శాఖలో ఉన్న ఫైళ్లను రేవంత్ రెడ్డి తన వాళ్ల కోసం తెప్పించుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో దుమారం గా మారాయి.

**కాంగ్రెస్ అధిష్టానానికి కూడా సురేఖ కుమార్తె సుస్మిత షాక్!**

ఒకపక్క జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, మరోవైపు భవిష్యత్తులో జరగాల్సిన లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో ఏకంగా ముఖ్యమంత్రి నే టార్గెట్ చేసి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత మాట్లాడడం అటు కాంగ్రెస్ అధిష్టానానికి కూడా షాక్ ఇచ్చింది. ఈ క్రమంలోనే కొండా సురేఖ, కొండా సుస్మిత మీనాక్షి నటరాజన్ ను కలిసి ప్రస్తుత వివాదానికి గల కారణాలు, కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు.

**సురేఖ ఎపిసోడ్ తో ఆలోచనలో పడ్డ కాంగ్రెస్ అధిష్టానం?**

రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కు మూడు రోజుల ఎపిసోడ్ పై వివరణ ఇచ్చిన కొండ సురేఖ కావాలని తనను టార్గెట్ చేస్తున్నట్టుగా పేర్కొన్నారు. అయితే సురేఖ, ఆమె కుమార్తె చెప్పింది విన్న కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ కొండా సురేఖ పైన చర్యలకు దిగితే తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అభాసు పాలయ్యే అంశాలు బయటకు వస్తాయని అధిష్టానం ఆలోచనలో పడింది.

**కొండా సుస్మిత వ్యాఖ్యలతో సురేఖ ఎపిసోడ్ ముగిసినట్టేనని ప్రచారం?**

ఇప్పటికే కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి పైన చర్చ జరుగుతున్న వేళ తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం లేదు. ఈ క్రమంలోనే కొండ ఎపిసోడ్ కు కాంగ్రెస్ అధిష్టానం ముగింపు పలికినట్టు సమాచారం.

## మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అదనంగా 90 కోట్లు మంజూరు

సీఎం రేవంత్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 90 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మామునూరు ఎయిర్‌పోర్ట్ విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, రన్‌వే పొడిగింపు, లైటింగ్, సెక్యూరిటీ ఫెన్సింగ్ వంటి కీలక పనుల కోసం రాష్ట్ర 90 కోట్ల నిధులను మంజూరు ఇస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. వరంగల్ ప్రజల దీర్ఘకాల స్వప్నం అయిన మామునూరు విమానాశ్రయం త్వరలోనే పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించబోతోందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వ్యక్తిగత చొరవతో మరో అడుగు ముందుకు పడింది అని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సేకరణ నిమిత్తం ఇప్పటికే 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎయిర్పోర్ట్ అభివృద్ధి నేడు 90 కోట్లు విడుదల చేయడం పట్ల ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌పై చూపుతున్న దృష్టి అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. వరంగల్ నగరం, హనుమకొండ, కాజీపేట ప్రాంతం అభివృద్ధికి మామునూరు ఎయిర్‌పోర్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ కోసం కోమటిరెడ్డి పాపం ఆస్తులు అమ్ముకున్నారట?

ఏదైనా ఒక ప్రకటన చేసే ముందు ఎంత వాస్తవంఉందో?ఆత్మవిమర్శ?

ప్రజలు ఏది చెప్పినా నమ్ముతారని అది చెబితే నలుగుర్లోనవ్వులపాలు?

కాంగ్రెస్ పెట్టిన భిక్ష వల్లే కోమటిరెడ్డి బ్రదర్స్ కోటీశ్వరులయ్యారు

కాంగ్రెస్ పార్టీ కోసం తాను సర్వం త్యాగంచేశానంటే నవ్వొచ్చేవిశయయం?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

మనం ఏదైనా ఒక ప్రకటన చేసే ముందు అందులో ఎంత వాస్తవం ఉందో ఒకసారి పరిశీలించుకోవాలి. నలుగురు నమ్మేలా ఉండాలి. అలా కాకుండా నేను రాజకీయ నేతను కదా! నా ప్రజలు ఏది చెప్పినా నమ్ముతారంటూ ఏది పడితే అది చెబితే ఏమవుతుందంటే అందరిలో నవ్వులపాలవ్వాల్సి వస్తుంది. సరిగ్గా ఇది కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వర్తిస్తుంది. ఎందుకంటే ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తులు అమ్ముకున్నారట. మధ్యలో భారతీయ జనతాపార్టీకి వెళ్లి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేసిన నాయకుడు నిజంగా ఆస్తులు అమ్ముకునేవాడైతే అసలు వేరే పార్టీలోకి వెళ్లేవాడు కదా అంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం తాను సర్వం త్యాగంచేశానంటే నవ్వొస్తోందట?

కాంగ్రెస్ పార్టీ కోసం తాను సర్వం త్యాగం చేశానని, కానీ తనను పట్టించుకోవడంలేదంటూ వాపోయారు. దీంతో రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ నేతలు కూడా నిజమే కాబోలు అనుకుంటూ నవ్వుకుంటున్నారు. ఆస్తులు అమ్ముకోవడానికి బదులుగా కాంగ్రెస్ పార్టీని చచ్చిపోయేలా చేయడానికి, కాంట్రాక్టులు దక్కించుకోవడానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇబ్బందులు పెట్టడానికి మాత్రం బాగా పనిచేశారు. వాస్తవానికి ఎన్నికలకు సంవత్సరం ముందు బీజేపీలో చేరి కాంగ్రెస్ ను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది. అదే మునుగోడు ఉప ఎన్నిక. కాంగ్రెస్ ను రేవంత్ రెడ్డి కూడా కాపాడలేరు అని



చెప్పేందుకే ఆయన ఆ ఎన్నిక ద్వారా ప్రయత్నం చేశారు.

## కాంగ్రెస్ పెట్టిన భిక్ష వల్లే కోమటిరెడ్డి బ్రదర్స్ కోటీశ్వరులయ్యారు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెరవెనక కోమటిరెడ్డ వెంకటరెడ్డి ఎంత సహకారం అందించారో? అందరికీ తెలుసని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆ ఎన్నికలోనే కాంగ్రెస్ పార్టీ గెలవదంటూ కాంగ్రెస్ లోనే ఉండి వెంకటరెడ్డి మాట్లాడారు. ఇటువంటి నాయకుడుఇప్పుడు మంత్రి అయ్యాడు అంటే కేవలం రేవంత్ రెడ్డి పుణ్యమా అని. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినప్పుడు సభలకు డబ్బులు ఖర్చుపెట్టడానికి కూడా ముందుకు రాలేదు. కాంగ్రెస్ పార్టీ ద్వారా కాంట్రాక్టులు దక్కించుకొని, దండిగా డబ్బులు సంపాదించుకొని కుబేరులుగా చెలామణి అవుతున్న కోమటిరెడ్డి సోదరులకు అదంతా కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్ష అని గుర్తుంచుకుంటే చాలని పార్టీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

# బీసీ రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తగలాలి జేపీసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య పిలుపు

సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానికి సీఎంరేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత

బీసీలకు 42% రిజర్వేషన్ల పట్ల సీఎం కు ఏ మాత్రం చిత్తశుద్ధిలేదు

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేదాకా ఈ పోరాటం ఆగదు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేందుకు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ బంద్ సెగ ఢిల్లీకి తాకాలని, పోరాటం ఆగేది లేదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం ఆగదని, అందరూ ఏకమై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బంద్ ముగింపు కాదని ఇది ఆరంభం మాత్రమేనని జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజులశ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీలపట్ల వ్యవస్థలు వ్యతిరేకంగా ఉన్నాయనడానికి నిదర్శనమని వైస్ చైర్మన్ విజిఆర్ నారగోనిఆరోపించారు. హైకోర్టుతీర్పు పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీసీ జేఏసీ కోచైర్మన్ డి. రాజారాంయాదవ్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు మేకల కృష్ణ, కొత్త లక్ష్మణ్ పటేల్, నీలకంఠం ముదిరాజ్, బొమ్మ అమరేందర్ పాల్గొన్నారు.

# దళితులపై కులదురాహంకార దాడులు కొనసాగితే దేశవ్యాప్త ఉద్యమాలు తప్పవు - ఎమ్మార్పీఎస్ హెచ్చరిక

సుప్రీంకోర్టు సీజేఐపై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి- ఎమ్మార్పీఎస్ డిమాండ్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 17:

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి మీద దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ పాల్గొన్నారు సోమన్న మాట్లాడుతూ, జస్టిస్ గవాయి పైన దాడి కేవలం ఆయన పైన జరిగినదిగా కాకుండా, భారత రాజ్యాంగం మరియు దళిత సమాజం మీద జరిగిన దాడిగా పేర్కొన్నారు. గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం మాట్లాడటాన్ని కొంతమంది అగ్రకుల న్యాయవాదులు జీర్ణించుకోలేక కులదురాహంకారంతో ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు "ఇలాంటి కుల దురాహంకార దాడులు కొనసాగితే, భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్త దళిత ఉద్యమాలు ప్రారంభిస్తాం," అని హెచ్చరించారు తరువాత సుప్రీంకోర్టు సీజేఐపై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు బలమైన చట్టాలు తేవాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో





ఇంచార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఎల్తూరి సురేష్ మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ గోపాల్పూర్ శాఖ అధ్యక్షుడు ఏల్తూరి వినయ్ మాదిగ, చింతలపల్లి శాఖ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, రాజేందర్, నవీన్, రమేష్, శ్రీకాంత్, బన్నీ, బబ్లు, పవన్, టిల్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అనీషా రూహి

మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 18

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో అనూష రూహి అన్నారు మద్దిరాల మండలంలోని రామచంద్రాపురం రెడ్డిగూడెం మద్దిరాల కుంటపల్లి కుక్కడం గుమ్మడవెల్లి లలో సేర్పు ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రామ్ శెట్టి శ్రీనివాస్ సిసి సుధాకర్ ఏఈఓ అనూష కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు పచ్చిపాల వెంకన్న వల్లపు రమేష్ పాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

హనుమకొండ వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచరలోని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వేలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ), పీచర లోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు. మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన, స్థానిక తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ పరిశీలకులతో అజ్గర్ అభిప్రాయం

ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.



ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షుడి ఎంపికలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు మహీరధన్ నాగులవంచ ఫంక్షన్ హాల్‌లో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ మరియు చింతకాని మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్.కె. పాషా పాల్గొన్నారు. ఇద్దరూ పరిశీలకులకు తమ అభిప్రాయాలను వివరిం చారు. మహమ్మద్ అజ్గర్ మాట్లాడుతూ, పార్టీ బలపడాలంటే స్థానిక స్థాయిలో క్రమబద్ధమైన నాయకత్వం అవసరమని, అందుకోసం నిబద్ధతతో పనిచేసే నాయకుడిని ఎంపిక చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ విక్రయదారులకు సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిమాపక, పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా త ప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు స మాచారం ఇవ్వండని పోలీస్




కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుండామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశం లో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, , జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు,శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఈ, ఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతతో 42 శాతం రిజర్వేషన్ సాధిద్దాం

ముదిగొండ బీఆర్ఎస్ మద్దతు

ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.



నేడు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే బీసీ బంద్ కు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనదని, ప్రతి బీసీ సమాజం వ్యక్తి ఐక్యంగా పాల్గొని బంద్ విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ముదిగొండ బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మరావు మాట్లాడుతూ, "బీసీల ఐక్యత వర్ధిల్లాలి. 42 శాతం రిజర్వేషన్ మన ఐక్యతతోనే సాధ్యమవుతుంది. అందరూ రేపు జరిగే బీసీ బంద్‌లో పాల్గొని తమ గళం వినిపించాలి" అన్నారు. అలాగే మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ సమాజం మొత్తం కలిసి ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. "బీసీల హక్కుల కోసం ఏకమవుదాం ు 42 శాతం రిజర్వేషన్ సాధిద్దాం" అని తోట ధర్మరావు పిలుపునిచ్చారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి గారి మీద దాడిని ఖండిస్తూ ఎంఎస్పి నిరసన

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి గారి మీద దాడిని ఖండిస్తూ బాచుపల్లి మండల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నిరసన కార్యక్రమం చేపట్టారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన ధర్నా చేపట్టారు ఈ దాడి ప్రజాస్వామ్యంపై అలాగే రాజ్యాంగం పైన దాడి అని మేడ్చల్ మల్కాజిగిర అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దాడి చేసిన వ్యక్తిని న్యాయవాది రాకేష్ కిషోర్ వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఇంచార్జ్ ముత్యపాగ శ్రీనివాస్ మాదిగ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ బోరు రవి మాదిగ మట్ట నరసింహులు మేడ్చల్ జిల్లామాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమిమాదిగ బాచుపల్లి గ్రామ అధ్యక్షులు ఏసు మాదిగ రామకృష్ణ మాదిగ దోర్నాల వెంకటేష్ రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన పామేన భీమ్ భరత్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిసి సంఘాలు రేపు తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. రేపటి (18/10/2025) శనివారం నాడు తలపెట్టిన "బీసీ బంద్" కు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, తెలంగాణ బంద్ కు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ సంపూర్ణ మద్దతు తెలిపారు, ఈ సందర్భం గా మన చేవెళ్ళ నియోజకవర్గంలో అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అన్నదానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మాలవిరమణ వరకు నిత్యఅన్నదానం కార్యక్రమం ఏనుగుల మాధవ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని అయ్యప్ప స్వాములకు, భక్తులకు వడ్డించారు..అనంతరం అరుణ్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు, భక్తులకు భక్తి స్వామి వారి ఆశీస్సులు అందించారు..ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేపటి బందును విజయవంతం చేయండి.

**సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి వై మహేందర్ .**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**




ఈ సందర్భంగా సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి వై మహేందర్ మాట్లాడుతు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసింది ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్ల చేర్చడం ద్వారా దీని సాకారం చేయాలనే డిమాండ్ తో రేపు రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. న్యాయమైన ఈ బందులో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నది కావున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో ఈ రిజర్వేషన్ల అమలు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. బీసీల యొక్క న్యాయమైన డిమాండ్ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రేపు తలపెట్టిన రాష్ట్ర బంద్ను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కమిటీ పిలుపునివ్వడం జరిగింది.

# నిజమైన సంస్కృతీ, సంప్రదాయాల పునరుజ్జీవన యాత్ర "ధర్మ విజయ యాత్ర"

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యాశీస్సులను అందుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులు.**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన "ధర్మ విజయ యాత్ర" కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కొంపల్లి ఎస్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు కుటుంబసమేతంగా హాజరై శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికి జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొనగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులకు వారి దివ్యాశీస్సులను అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు మా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి చేపట్టిన ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, మనలోని సద్గుణాలు, సత్సంకల్పాలు



పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి – రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె.వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, శ్రీదుర్గా సేవా సమితి సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా నాయకులు వికారాబాద్ లో నిరసన ధర్నా

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ సిపిఐ జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ విమర్శించారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో పాల్గొంటామనీ, లేదంటే స్వతంత్రంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా ఆమోదించలేదని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు. ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించుకోవాలంటూ సూచించిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిందనీ, అన్ని రాజకీయ పార్టీల మద్దతునూ కోరిందని చెప్పారు. ఈ బంద్‌కు బీజేపీ కూడా మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు. కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు రాష్ట్రబంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారని వివరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న




కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా?అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంలో సీపీఐ(ఎం) మద్దతునిస్తుందని చెప్పారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వడంతో ప్రజలకు సరైన దిశ ఉండబోదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు శుక్రవారం చలో రాజ్‌భవన్. ఈనెల 18న బీజేపీకి వ్యతిరేకంగా బంద్ చేపడితే పాల్గొంటామనీ, లేదంటే అదేరోజు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలాలు, పట్టణాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, బైక్ యాత్రలు నిర్వహిస్తామనీ, కేంద్రం తీరును నిరసిస్తామని అన్నారు. ఇందులో బీసీ సంఘాలు, అభ్యుదయ సంఘాలు, ప్రజాతంత్రవాదులు పాల్గనాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకునే రాజకీయ పార్టీని అందరూ గుర్తించాలని సీపీఐ(ఎం) అన్నారు. ఈ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఆ పార్టీకి, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ జరగాలన్నారు. బీజేపీ ఉన్న వేదికల్లో తాము పాల్గనేది లేదని స్పష్టం చేశారు. తాము స్వతంత్రంగా ఉద్యమాలను చేపడతామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ సతీష్ నవీన్, నాయకులు కార్యకర్తలు లక్ష్మయ్య రాహుల్ దశరథ్ మహేందర్ యాదగిరి బుచన్న కిషన్ అరుణ్ సిపిఎం సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని ఆదేశించిన

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం ధన్నారంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రబీ 2024-25 కి సంబంధించిన సిఎంఆర్ డెలివరీల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా డెలివరీల ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యజమానికి సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ కృష్ణ ఉన్నారు.



# బందుకు మద్దతు తెలిపిన అబ్దుల్ అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

బీసీ జే.ఏ సీ బందుకు ట్రస్మా మంచిర్యాల్ జిల్లా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ వేదికగా ట్రస్మా మంచిర్యాల జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం జరుగుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఇటీవల హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బీ.సీ జె.ఏ.సి ఉద్యమ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించే తెలంగాణ బంద్ లో ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెతుల రాజేంద్ర పాణి, శ్యామ్ సుందర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, రేగేళ్ల ఉపేందర్ ట్రస్మా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.




# టీజీవిపి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ రేపు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఏదైతే 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకై బీసీ సంఘాలు తలపెట్టినటువంటి తెలంగాణ బంద్ కు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంది కాబట్టి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాలలు మరియు కళాశాలలో సంపూర్ణంగా బందుకు పిలుపునివ్వడం జరుగుతోంది ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించగలరు. అలాగే పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు ఈ బందుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్క పాఠశాల మరియు కళాశాలలో బంద్ పెట్టాలని టీజీవిపి విద్యార్థి పరిషత్ కోరుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, బిక్నూర్ మండల ప్రెసిడెంట్ భరత్, రాజ్, ధనుష్, రాహుల్, అఖిల్, అబాస్ తదితరులు పాల్గొన్నారు.




# సకాలంలో స్పందించి రక్తం అందించిన రక్తదాత సమూహ నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**




తేది 17 అక్టోబర్2025 రోజున ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన అర్షియ అనే 16 సంవత్సరాల అమ్మాయి రక్త హీనత తో డాక్టర్ నాగేశ్వర రావు హాస్పిటల్ ఎల్లారెడ్డిలో చికిత్స పొందుతూ బి నెగిటివ్ రక్తం అవసర నిమిత్తం పరుష వెంకటరమణ కామారెడ్డి రక్త దాతల సమూహం ఉపాధ్యక్షుణ్ణి సంప్రదించడంతో పి శ్రీధర్ గౌడ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మానవత దృక్పథం తో స్పందించి 27 వ సారి రక్త దానం చేసి సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారు.సకాలంలో స్పందించి రక్త దానం చేసి చిన్నారి ప్రాణాలను కాపాడినందుకు కామారెడ్డి రక్త దాతల సమూహ వ్యవస్థాపకుడు డాక్టర్ బాలు మరియు కామారెడ్డి రక్త దాతల సమూహం అధ్యక్షులు జమీల్ అహ్మద్ అభినందించారు. ఈ కార్యక్రమంలోకామారెడ్డి రక్త దాతల సమూహం కార్యవర్గ సభ్యులు,చిన్నారి తల్లితండ్రులు, కే బీ ఎస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ బంద్ శాంతియుతంగా జరుపుకోవాలని డీజీపీ పిలుపు

- అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక - ఈ బంద్ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ!- బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు - ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బంద్! - బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరాల్సిందేనని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు శనివారం (అక్టోబర్ 18) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే! ఈ బంద్‌కు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. అయితే తెలంగాణ బంద్ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని స్పష్టం చేశారు. బంద్ పేరుతో అవాంఛనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.
రేపు చేపడుతున్న బంద్‌కు సంబంధించిన పరిస్థితులను పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీజీపీ స్పష్టం చేశారు. ఇక, అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ బంద్‌కు ఇప్పటికే పలు ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో అధికార కాంగ్రెస్ కూడా రాష్ట్రవ్యాప్తంగా బంద్‌నకు మద్దతిచ్చింది. బీజేపీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలోని బీసీ నాయకుల ప్రతినిధి బృందం గాంధీ భవన్‌లో టీపీసీసీ మహేష్ గౌడ్‌ను కలిసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ హామీకి అనుగుణంగా సామాజిక–ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే శాస్త్రీయంగా నిర్వహించబడిందని గుర్తు చేశారు. పెరిగిన బీసీ రిజర్వేషన్ల అమలుకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు.




# ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రం ఏర్పాటు

మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని సూర్యాపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గాంధీ నగర్ లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పిపిసి కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేమశాతం 17% ఉండేవిధంగా ధాన్యం ఆరబెట్టాలని, తడిసిన ధాన్యము లారీలలో వేరుగా పంపాలని లేనట్లయితే మిల్లుల దగ్గర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎగ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు 2389/-, బి గ్రేడ్ కు 2369/-, సన్న వడ్లకు 500/- బోనస్ చెల్లిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఈ సీజన్ లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఖరీఫ్ సీజన్ లో రికార్డు స్థాయిలో ఒక కోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని ఆయన చెప్పారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పేస్ -2కు మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం పట్ల ఆయన తెలంగాణ రాష్ట్ర





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ ఆలయం ఛైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చింత మల్ల రమేష్, రెబల్ శ్రీను, ఉగ్గం బుచ్చి రాములు, పిఏసిఎస్ సూర్యాపేట క్లస్టర్ ఆఫీసర్ ఆనంద్ సెక్రెటరీ శ్యామ్ సుందర్ రెడ్డి,, వెంకట్ రెడ్డి, వీరయ్య, వెంకటేష్ ,నవకాంత్, నాగరాజు వెంకన్న, బక్కయ్య, ఏఇవో స్వాతి రైతులు నారాయణ,బానోతునాగు, రవీందర్, భిక్షం, కోట్యా తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ పై దాడి అనాగరికం: ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్టల సందీప్ మాదిగ

దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

వేములపల్లి మండల తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన నాయకులు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 17

వేములపల్లిమండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుల పుట్టల సందీప్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి.పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా అక్టోబర్ 7,2025 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనాలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు.కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇరుగు యుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వలపు దాసు నాగయ్య, పెదమం ప్రసాద్ , పగడాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు నిల్

నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని పెట్రోల్ బంకుల్లో నిబంధనలను ఉల్లఘిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ వ్యాపారానికి ఇస్తున్న ప్రాధాన్యత కనీస అవసరాలకు ఇవ్వడం లేదు. తరచూ తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్ అధికారులు అటువైపు తొంగిచూడడం లేదు. బంక్లో పొందాల్సిన సేవలపై పౌరులకు అవగాహనలేకపోవడంతో బంక్ యజమానులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరి స్తున్నారు. బండ్లకు ఎయిర్ చెక్తోపాటు ఇతర 15 రకాల సేవలను బంకుల్లో అందించాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు.

**మొత్తం మండలంలో 5 బంక్ లు....**

మండలంలో టూ వీలర్స్ వెహికల్స్, ఫోర్ వీలర్లు ఆటో రిక్షాలు ఇతర త్రీ వీలర్ వె హికల్స్, స్కూల్ బస్సులు, లారీలు, టిప్పర్లు జేసీబీలు, ప్రొక్లెయిన్లు వంద దాకా ఉన్నాయి. మండలవ్యాప్తంగా వివిధ ఆయిల్ కంపెనీలకు చెందిన 5 పెట్రోల్, డీజిల్ బంక్స్ ఉన్నాయి. నిత్యం సుమారు రూ పది లక్షల వరకు సేల్స్ అవుతున్నట్లు అంచనా. పెట్రోల్, డీజిల్ అమ్మకాలకు పరిమితం కాకుండా 15 రకాల సేవలు అందించాల్సి ఉంది. బంక్లో ఉచితంగా ఎయిర్ చెక్ చేయడంతోపాటు క్లీన్ టాయిలెట్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, తాగునీరు పెట్టాలి. వీటితోపాటు కంప్లెయింట్ అండ్ సజేషన్ బాక్స్, పనివేళలు తెలిపే బోర్డు, అగ్ని ప్రమాద పరికరాలు, ఇసుక నింపిన బకెట్లు, ధరల పట్టిక, ఇంధనం కొలత పరికరాలు, ఎమర్జెన్సీ కాల్ నంబర్ వంటివి బంక్లోకి ఎంటర్ కాగానే కనబడేలా ఏర్పాటు చేయాలి. ప్రతి బంక్ లో ఆయిల్ కంపెనీకి చెందిన లోకల్ ఆఫీసర్ పేరు వారి ఫోన్ నంబర్ వినియోగదారులకు కనబడేట్లు విధిగా పెట్టాలి. ఏ బండిని ట్యాంక్ ఫుల్ చేయొద్దని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి. అయితే వీటిలో ధరల పట్టిక, నో స్మోకింగ్, నో సెల్ఫోన్, ఇంజిన్ ఆపు చేయండి వంటి సూచికలు పెట్టి మిగతా సేవల జోలికి వెళ్లడం లేదు.




**ఉత్సవ విగ్రహాల్లా ఎయిర్ మిషన్లు....**

తనిఖీ ఆఫీసర్లకు కనబడేలా బంక్లో లో ఒక మూలకు ఎయిర్ చెక్ మిషన్ పెట్టి సర్వీస్ చేయడం లేదు. కస్టమర్లు ఎప్పుడు ప్రశ్నించినా రిపేర్లో ఉందని దాటవేస్తున్నారు. కొన్ని బంకుల పక్కన తెలివిగా ప్రైవేట్ పక్చర్ షాప్ల రన్ చేయిస్తున్నారు. లైసెన్స్ లు పొందడానికి ఏర్పాటు చేసిన టాయిలెట్స్ కస్టమర్లకు అందుబాటులో ఉండడం లేదు. ఉన్న వాటికి తాళాలు వేసేశారు. పుయల్ కొలతలపై అనుమానం వచ్చినప్పుడుడం నిలదీస్తున్న వినియోగదారులు అసలు తాము పొందాల్సిన సర్వీస్ లపై అవగాహన లేదు. తనిఖీలతో పరిష్కరించాల్సిన అధికారులు మా మూళ్లతో సైలెంట్ అవుతున్నారు...

# జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఈకేవైసీ తప్పనిసరి: ఏపీఓ రాజు

నీలగిరి వార్త పాలకీడు



పాలకీడు మండలంలో ఉన్న 22 గ్రామపంచాయతీలలో మొత్తం నమోదైన సంఖ్య 12218, ఈకేవైసీ చేయించుకున్న వారి సంఖ్య 7894, మిగిలిన వారు 4320 మంది, ఉపాధి హామీ కార్మికులందరూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో భాగంగా ఉపాధి పొందాలనుకునే ప్రతి జాబ్ కార్డు కలిగిన వ్యక్తికి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రాజు తెలిపారు. అతను తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత ఉపాధి పనులు చేయాలంటే ముద్ర ఆధారిత హాజరు తప్పనిసరిగా అమలులో ఉన్నందున శ్రామికుల ఈ కేవైసీ పూర్తవ్వకపోతే వారికి పని అవకాశాలు లభించవు. ఈ కారణంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తాము నివసిస్తున్న గ్రామపంచాయతీకి వెళ్లి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జాబ్ కార్డు ద్వారా హౌసింగ్, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరు లోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నందున అది చెల్లుబాటు కావాలంటే ఈ కేవైసీ అవసరం అని స్పష్టం చేశారు.

# పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని పత్తి చేలను శుక్రవారం వ్యవసాయ అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పత్తి రైతు తాము పండించిన పత్తి పంటను కాపాస్ కిసాన్ ఆఫ్ ద్వారా నమోదు చేసుకొని తామే స్వయంగా సిసిఐ కు అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కాపాస్ కిసాన్ ఆప్ ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలో స్వయంగా రైతులకు వివరించారు. ప్రతి రైతు తమ మొబైల్ నెంబర్ను సరిచూసుకోవాలని సరియైన మొబైల్ నెంబర్ లేకపోతే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సరి అయిన మొబైల్ నెంబర్ను నమోదు చేసుకోవాలని సూచించారు. తర్వాత స్థానిక ఏ డి ఏ కార్యాలయంలో పత్రిక విలేకరులకు కూడా కాపాస్ కిసాన్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్ ఏఈఓ, అభిలాష్, బాలాజీ ,ఈమరియు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ టెక్నికల్ అఫీషియల్ గా వెన్నమల్ల విజయ్ కుమార్

నీలగిరి వార్త, సూర్యాపేట:-




జెడ్ పిహెచ్ ఎస్ సోలిపేట స్కూల్ లో పిఈటి గా విధులు నిర్వర్తిస్తున్న వెన్నమల్ల విజయ్ కుమార్, హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అక్టోబర్ 15 నుండి 18 వరకు జరుగుతున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23 నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫీషియల్ గా నియమితులైనారు. ఈ విషయాన్ని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసి యేషన్ కార్యదర్శి సారంగపాణి , టిఎఎ అధ్యక్షులు స్టాన్లీజోన్స్ , సూర్యాపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు , ఎస్ఎఎ కార్యనిర్వాహన కార్యదర్శి చెరుకు వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ఈ సందర్భంగా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫీషియల్ గా వెన్నమల్ల విజయ్ కుమార్ నియామకం పట్ల జెడ్ పి హెచ్ఎస్, సోలిపేట ప్రధానోపాధ్యాయులు శేషగాని శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓట్ చోరీపై సంతకాల సేకరణను ఉద్యమంగా చేపట్టాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

బిజెపి చేసిన ఓటు చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ మండలంలోని కొర్రతాండ లో ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ఓట్ చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఓట్ చోరీ పద్ధతిలోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఓటు చోరీపై జరుగుతున్న అవకతవకలు ఓట్ల తొలగింపు మొదలైన అంశాలను స్థానిక ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్,జీవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు, మీడియా కో కోఆర్డినేటర్ నర్ర బాలు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుబ్బ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలంలోని గన్నెర్ల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ధర్మతండాలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు క ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముత్యాలమ్మ దర్శించుకొనగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయతి నారాయణ రెడ్డి, నాయకులు రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సాదిక్,గోపాల్,రాజు, సేవ్య నాయక్, కోరెట్ల వెంకన్న, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ నిరంకుశ వైఖరిని ఖండించాలి

### - సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 17

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపార్ట్మెంట్ కోరినప్పటికీ అపార్ట్మెంట్ ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపార్ట్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12 వార్డు లలో గల పిల్లలమర్రి లో మెప్మా ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారం 17% తేమ శాతం పాటించాలని, రైతులకు మెప్మా సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలమర్రి లొ మరొక ఐకెపి కేంద్రం కావాలని కోరుతున్నారని, తప్పకుండా ఏర్పాటు చేస్తామని అన్నారు. గన్ని సంచులు, లారీల కొరత లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం సన్న వడ్ల కొనుగోలు పై క్వింటాల్ కు 500/- బోనస్ ఇస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, డిఎంసి వసంత్ కుమార్, టిఎంసి శ్వేత,ఐకెపి అధ్యక్షులు కమ్మ శెట్టి సాయమ్మ, ఆర్పి కోట్ల మంజుల, కొట్లసైదులు, కొట్లబుచ్చమ్మ, మామిండ్ల ఎల్లమ్మ, కమిటీ సభ్యులు బట్టు లక్ష్మి, రాచకొండ హేమలత, జేర్రిపోతుల లింగయ్య, ఎస్కే సాదక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బంద్ కు కాంగ్రెస్ మద్దతు

### పాలకీడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్ వి. సుబ్బారావు ఆధ్వర్యంలో

నీలగిరి వార్త పాలకీడు



బీసీ సంఘాల మేరకురాష్ట్రవ్యాప్తంగా రేపు అనగా అక్టోబర్ 18 శనివారం నాడు జరగనున్న బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిందని ఆ పార్టీ పాలకవీడు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. బీసీలకు సముచిత న్యాయం కల్పించాలనే ఉద్దేశంతో బీసీ సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కి మా పూర్తి మద్దతు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సమస్యలపై దృష్టి సారించి, వారి హక్కులను పరిరక్షిస్తుంది ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.అలాగే, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కమలాకర్

నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సన్న రకం. దొడ్డు వడ్లు కొనుగోలు కేంద్రం ను పాలకీడు తహసీల్దార్ కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సన్న రకం వడ్లు దొడు రకం వడ్లు రైతులు అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ “500 బోనస్ ఇవ్వటం జరుగుతుంది రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ధాన్యం రేటు క్వింటా ఒక్కంటికి ఏ గ్రేడ్ రూ.2389/- కామన్ గ్రేడ్ రూ. 2369/- కొనుగోలు చేయబడును. సన్న ధాన్యంనకు క్వింటాలకు (ఫైన్ వెరైటీ ధాన్యం) ప్రభుత్వం రూ. 500/- బోవన్ ఇస్తుంది.రైతులందరు వరి ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లతో తూర్పార పట్టుకొని తాలు, మట్టిపెళ్లలు లేని ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి, లేని యెడల కొనుగోలు చేయబడవు.రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రమునకు ధాన్యం తీసుకవచ్చిన వెంటనే పేరు రిజిస్ట్రేషన్ చేసుకొని టోకెన్ పొందాలి.రైతులు ఈ క్రింది డాక్యుమెంట్లు ఇచ్చిన తర్వాతనే ధాన్యం కొనుగోలు చేయబడును.పట్టాదారు యొక్క వాడకంలో ఉన్న బ్యాంకు పాసుబుక్ జీరాక్స్ మాత్రమే అంగీకరించబడును. పట్టాదారు పాసుబుక్ జీరాక్స్ఆధార్ కార్డ్ జిరాక్స్ తో వరి ధాన్యం కొనుగోలు కేంద్రములో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం తేమ 17% లోపు ఉన్న తాలు మరియు మట్టి పెళ్లలు లేని ధాన్యం మాత్రమే కొనుగోలు చేయబడును,గోనె సంచులు రైతుల కల్లాల వద్దకు ఇవ్వబడును.ధాన్యం కొనుగోలు జరిగే వరకు వాటి భద్రత మరియు అకాల



వర్షాలకు ధాన్యం తడవకుండా చూసుకునే భాధ్యత రైతులదే.ప్రతి రైతు నుండి ఎకరాకు 32 క్వింటాలు ధాన్యం మాత్రమే కొనుగోలు చేయబడును.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఎంపిడిఓ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, సంఘ బంధం సిసి లు సుజాత, గురుమూర్తి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్ రెడ్డి, వెంకటరెడ్డి, మహిళా సంఘ బంధం ఏపిఎం రామాలక్ష్మి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాలుగోనారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - సమృద్ధిగా ఉపాధి- శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు
### - “జనహిత మార్నింగ్ వాక్”తో- మారనున్న పల్లెల రాత
### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని జటావత్ తండా మరియు కొర్ర తండాలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్, జీవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు, మీడియా కో కోఆర్డినేటర్ బాలు, ఎంపిడిఓ డానియల్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,వివిధ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 17

పెండింగ్లో ఉన్న రైతు భరోసా 2 లక్షల రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో పట్టణ, మండల సంఘం నాలుగో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సీజన్లో రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని కానీ క్షేత్ర స్థాయిలో చాలా వరకు రుణమాఫీ కాలేదని పెండింగ్లో ఉన్న రుణమాఫీని చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. భూభారతి లో ఆర్ ఓ ఆర్, సాదా బైనాముల, ధరణిలో తప్పులు సరిచేసి, ప్రోబిటీషన్లో ఉన్న సర్వే నెంబర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల సీజన్లో కాంప్లెక్స్, యూరియా కొరత ఏర్పడుతుందని అలా కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధర అందేలా చట్టం చేయాలని కోరారు. ప్రతి సీజన్లో రైతులు ప్రకృతి వైపరీత్యాల రీత్యా అకాల వర్షాలతో నష్టపోతున్నారని అలా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే కొనుగోలు చేపట్టాలని రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన




హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, నాయకులు గాయం వీరారెడ్డి, గోవింద్ రెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, ఊర్మిళ,అరుణ, చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు,సాయన్న, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి

### పాల్వాయి బాలయ్య మాదిగ

మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 18

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో సుప్రీంకోర్టు సిజేఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మద్దిరాల తాసిల్దార్ కార్యాలయం ముందు పాల్వాయి బాలయ్య మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలుపడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల తుంగతుర్తి ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ డిమాండ్ చేశారు శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మద్దిరాల మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు దానికి ఉదాహరణ జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగబడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చు అని దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీం కోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే




చెబుతున్నారు ఆ ధర్మం ను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా ?అందుకు తగిన ఆధారాలు ఉన్నాయా? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయరు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు అనంతరం సుప్రీం కోర్టులో సిజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండటం కోసం బలమైన చట్టాలు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొండగడుపుల శ్రీకాంత్ వెంకన్న సోమారపు ఎల్లయ్య రేణుక శ్రీను కృష్ణ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న.

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ డీసీసీ భవన్ లో స్థానిక శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు గారి అధ్యక్షతన నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ , వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ అగ్రవర్ణాలకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలను ఏకతాటికి తీసుకొచ్చి అందరితో కలిసిపోయే పార్టీ కాంగ్రెస్ అని ఎంపీ అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన



వారికి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా మండల డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల అన్ని వర్గాల ప్రజలతో రాష్ట్ర బంద్ ను విజయవంతం చేద్దాం.

## - ఎంపీ రవిచంద్ర.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీసీ రిజర్వేషన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వతేదీన శనివారం జరుపతలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ బీసీల ఓట్లు దండుకుని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు.కాంగ్రెస్ 140 ఏళ్ల చరిత్రంతా కూడా మోసపూరితం,ద్రోహపూరితం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు ఉమ్మడి రాష్ట్రంలో అవకాశాలు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ ఏ బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మొండి చెయ్యి చూపుతున్నారని కాంగ్రెస్ నేతల వైఖరిని ఆయన నిలదీశారు.పార్లమెంటులో చట్టం చేయడం, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చడం ద్వారానే 42% రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతూ వస్తున్నదన్నారు.మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వకుండా,ఇచ్చిన హామీ మేరకు వార్షిక బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించకుండా, రిజర్వేషన్స్ పెంచకుండా కాంగ్రెస్ పాలకులు చేస్తున్న మోసాన్ని సబ్బండ వర్గాలు గుర్తించాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో సముచిత గౌరవం లభించిందన్నారు.తనతో పాటు మరో నలుగురు బీసీ నాయకులు కే.కేశవరావు డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్ బడుగుల లింగయ్య యాదవ్ లను పెద్దల సభ రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు తెలంగాణ మొట్టమొదటి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, కౌన్సిల్ ఛైర్మన్ గా స్వామి గౌడ్, హైదరాబాద్ మహా నగరానికి మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను నియమించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.అలాగే,మహిళలతో పాటు బీసీలకు చట్టసభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని ఆయన వివరించారు. రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని,పార్టీల పరమైన రిజర్వేషన్లు బీసీలకు ఆమోదయోగ్యం కాదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.పార్లమెంటులో



బీసీ బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు.రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ చేసిన, చేస్తున్న మోసాలను ఎండగడుతూ, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం జరుప తలపెట్టిన రాష్ట్ర బంద్ లో భాగస్వాములై విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపులతో పాటు సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు.ఈ బంద్ కు సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా ఆర్టీసీ కార్మికులు,విద్యా సంస్థలు, ఉద్యోగులు,వ్యాపారస్తులు, సినిమా టాకీసుల యాజమాన్యాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేద్దాం

### బీజేపీ పార్టీతోనే బీసీలకు న్యాయం

### 18న బంద్ కి బీజేపీ సంపూర్ణ మద్దతు

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న బీసీ బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ నగర బీజేపీ కార్యాలయంలో బీసీల ఐక్యతకై ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని వాపోయారు కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, %శ్రీ%దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి




కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీల కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసారు. రేపు 18 న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ కి విద్యా సంస్థలు, కళాశాలలు, వ్యాపార రంగాలు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మాజీ జిల్లా జెడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు కందిమల్ల మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, కరీమాబాద్ మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి ఖండన

### ముదిగొండలో ఎంఆర్పీఎస్ నిరసన.

### రాకేష్ కిషోర్‌ను వెంటనే పట్టుకోవాలని బొడ్డు అనిల్ మాదిగ డిమాండ్.

**ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ ముదిగొండ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ మరియు అనుబంధ సంఘాలు సంయుక్తంగా నిరసన చేపట్టాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ నేతృత్వం వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి కందికట్ల విజయ మాదిగ, విహెచ్పీఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ, అక్టోబర్ 7న సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా రాకేష్ కిషోర్ అనే వ్యక్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద షూ విసరడం ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా అన్నారు. ఈ ఘటన దేశంలోని దళిత పీడిత వర్గాలను తీవ్రంగా బాధించిందని తెలిపారు.దాడి వెనుక ఉన్న నిజాలను వెలికి తీయడానికి రిటైర్డ్ న్యాయమూర్తులతో విచారణ




జరపాలని, రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు చేసి వెంటనే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకుడు బంక మల్లయ్య, నాయకులు కట్టకూరు ఉపేందర్, మట్టెల సతీష్, కళ్యాణ్, భద్రయ్య, లంజపల్లి భద్రం మాదిగ, రాంబాబు, రామకృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్లు, పంది వీరబాబు, గోపాలరావు, రాంప్రసాద్, ఉపేందర్, నాగ తదితరులు పాల్గొన్నారు.ముదిగొండలో జరిగిన ఈ నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## ముదిగొండలో ఉత్సాహంగా యువ క్రీడా పోటీలు.

### ఆరోగ్యకర సమాజానికి క్రీడలే బాట - తహసీల్దార్ సునీతా ఎలిజబెత్.

**ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.**

ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజ్వల యువజన సంఘం మరియు మేరా యువభారత్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాలతో, అకౌంటెంట్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో ఈ క్రీడా వేడుకను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ హాజరై యువతీ యువకులను ఉత్సాహపరిచారు. ఆమె మాట్లాడుతూ, “క్రీడలు శారీరకంగా మాత్రమే కాదు మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయిస్తే జీవితం ఉల్లాసంగా మారుతుంది” అని పేర్కొన్నారు.కబడ్డీ, షటిల్, రన్నింగ్, టగ్ ఆఫ్ వార్ వంటి విభాగాల్లో జరిగిన పోటీల్లో 160 మంది యువతీ యువ కులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనం తరం విజేతలకు ఏఎస్ఐ అబ్దుల్ కలీక్ చేతులమీదుగా ట్రోఫీలు, సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షుడు చింతమల్ల పాపయ్య, కానిస్టేబుల్ అంజ య్య, పి.టి యూనిస్, కళాశాల ప్రిన్సిపాల్ కే. గురవయ్య, అధ్యాపకులు ఎం. సతీష్ రెడ్డి, డి. రమణ తదితరులు పాల్గొన్నారు.మైదానమంతా యువత ఉత్సాహంతో మార్మోగింది. క్రీడలతో ముదిగొండ యువత తమ ప్రతిభను చాటుకుని అందరినీ ఆకట్టుకున్నారు




# సామాజిక సేవ పరమావధిగా చిరు వ్యాపారస్తులకు సహాయం అందిస్తూ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



నాడు 200 పెద్ద గొడుగులు పంపిణీ చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి రోడ్డుపై చిరు వ్యాపారులు అండగా రాజనాల శ్రీహరి మాట్లాడుతూ గతంలో రోడ్లపై చిన్న వ్యాపారులకు 200 గొడుగులు పంపిణీ చేశారు గతంలో 10000 గొడుగులు 10000 బెడ్ షీట్లు 5000 బియ్యం బస్తాలు పంపించేసినారు అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వ్యాపారాలు కరోనా సమయంలో ఏరోజైనా రాజకీయ పార్టీలు నాయకులు ఇంటి నుంచి బయటికి రాని సమయంలో అందరికీ పెద్దవారికి మందుల ఖర్చులకు డబ్బులు ఇచ్చినాను పేదలను ఆదుకోవడంలో ముందు ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్ సోలా విజయ్ రామచందర్ అఖిల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ ఆలయం!



ప్రతి అక్షరం ఒక వ్యూహాత్మకమే ప్రతి పదం ఒక పద్మవ్యూహమే ప్రతి వాక్యం ఒక నదీ ప్రవాహమే ప్రతి పుస్తకం ఒక సముద్ర గర్భమే కవిత్వంలో తత్వాల కవిత్వీకరణ సమర సన్నాహాలకు సూత్రీకరణ విజయా పజయా లకు చిత్రీకరణ అమరవీరుల ఆశయాల స్వీకరణ తెరచిన ప్రతి పుస్తకం విజ్ఞాన దీపిక చదివిన పుస్తకం ఒక చైతన్య దీపిక అవగతమైన పుస్తకం ఒక కరదీపిక పోరాట ఆరాటాలకు ఆహ్వాన పత్రిక రచయితల రచనలకు రణక్షేత్రాలు కవుల కవిత్వాలు యుద్ధ తంత్రాలు పాఠకుల ఆలోచనల మార్గదర్శకాలు ఆరాటాల పోరాటంలో ఆయుధాలు మస్తిస్కాల కుస్తీలకు ఒక మంత్రాలయం తవ్వుతున్న కొద్దీ తరగని పుస్తకాలయం ఆవిష్కరించిన గ్రంథాలకు మహా నిలయం గ్రంథాలయం అదొక మానవీయ ఆలయం

**- కట్టెకోల చిన నరసయ్య 9951260316**

# మరోమారు మానవత్వం చాటుకున్న శ్రీ దక్ష, శాలివాహన ట్రస్ట్ లు

**ఖమ్మం నీలగిరి వార్త అక్టోబర్ 17:**

శాలివాహన వెల్ఫేర్ ట్రస్టు, శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీలు మరోమారు మానవత్వాన్ని చాటుకున్నాయి. ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలి తీవ్ర గాయాల పాలైన రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామానికి చెందిన పాలెల్లి రామకృష్ణ కుమారుడు పాలెల్లి మదన్ ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్, శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీల తరపున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు వెల్ఫేర్ కమిటీల నాయకులు మాట్లాడుతూ తమకు సంబంధించిన వారు ఏ ఆపదలో ఉన్నప్పటికీ తాము ఆదుకుంటామని పేర్కొన్నారు. మదన్ కుటుంబానికి తాము చంద్రుడు బాదోడిగా నిలుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డేర్ విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి కిరణ్, శ్రీ దక్ష ప్రజాపతి జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి. ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ట్రస్ట్ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు గౌరవ సలహాదారులు కోళ్లూరి పరుశురాములు సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య యూత్ మెంబర్ పొరళ్ల కృష్ణ శాతరాజు పల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు

### - బీసీ బందును జయప్రదం చేయండి

### - పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు

**ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 17:**

తెలంగాణా రాష్ట్రంలో నేడు తల పెట్టిన బీసీ 42% రిజర్వేషన్ కు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించిందని పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వర్ణ సుబ్బారావు పసుమర్తి శ్రీనివాసులు తెలిపారు. బీసీ నాయకులతో శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొని బంద్ కు పూర్తి మద్దతు పార్టీ నుండీ ఉంటుందని తమ నాయకత్వం తెలిపిందన్నారు తమ పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు నేటి బంధు కార్యక్రమంలో తమ జిల్లా నాయకత్వంతో పాటు కార్యకర్తలు పాల్గొంటారన్నారు. బందు ప్రశాంతంగా విజయవంతం చేయాలని వారు కార్యకర్తలను కోరారు



# ముదిగొండలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

అక్రమ రవాణా చేస్తే తప్పించుకోలేరు - సీఐ మురళి హెచ్చరిక

**ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు నిఘాను మరింత బలపరిచారు. సీఐ మురళి ఆదేశాలతో గంధసిరి మున్నేరు వద్ద పోలీసులు జెసిపి సాయంతో అక్రమంగా తవ్విన ఇసుకను గాడి తీయించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ రవాణాలు పర్యావరణానికి హానికరమని, ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా ఇసుక అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముదిగొండ పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఇసుక మాఫియాపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.




# ముదిగొండలో మండల స్థాయి క్రీడలకు శుభారంభం

విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి - ఎంఈఓ రమణయ్య.

**ముదిగొండ, అక్టోబర్ 17, నీలగిరి వార్త.**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ముదిగొండ మండల స్థాయి క్రీడలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని స్థానిక సెయింట్ యాన్స్ హైస్కూల్ మైదానంలో మండల ఎంఈఓ రమణయ్య మరియు టోర్నమెంట్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి కలిసి ప్రారంభించారు. మొదటగా హాకీ జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించారు. అనంతరం ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ, క్రీడలు మనిషికి శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యం ఇస్తాయని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

**మొదటి రోజు జరిగిన క్రీడల్లో అండర్-14 మరియు అండర్-17 బాలికలు పాల్గొన్నారు.**

సీనియర్ బాలికల ఖో–ఖో: 1వ స్థానం బాణాపురం 2వ స్థానం పెద్దమండవ సీనియర్ బాలికల వాలీబాల్: 1వ స్థానం బాణాపురం 2స్థానం ముత్తారం సీనియర్ బాలికల కబడ్డీ: 1వ స్థానం ఎడవల్లి 2వ స్థానం మాదాపురం జూనియర్ బాలికల ఖో–ఖో: 1వ స్థానం పెద్దమండవ 2వ స్థానం బాణాపురం జూనియర్ బాలికల వాలీబాల్: 1వ స్థానం బాణాపురం 2వ స్థానం పెద్దమండవ జూనియర్ బాలికల కబడ్డీ:1వ స్థానం మేడేపల్లి 2వ స్థానం వల్లభి ఈ కార్యక్రమంలో క్రీడల చైర్మన్ రమణయ్య, కన్వీనర్ వెంకటరామిరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ (పి.డి బాణాపురం), మండల సెక్రటరీ రవి కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారావు, అబ్బాస్, దేవి తదితరులు పాల్గొన్నారు. మైదానమంతా విద్యార్థుల ఉత్సాహంతో మార్మోగింది. క్రీడాస్ఫూర్తి నిండిన ఈ పోటీలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి.



# బిసి బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన

జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు లయన్ ఆడెపు రవీందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం వరంగల్ పద్మశాలి కార్యాలయంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధన కొరకు రేపు అనగా శనివారం జరిగే బిసి రాష్ట్ర బంద్ కు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 73 సంవత్సరాలుగా బీసీలను ఉన్నత వర్గాల వ్యవస్థ అనగా తొక్కుతూనే ఉంది ఇప్పటికైనా బీసీలు మేలుకొని ఉన్నత వర్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని మన పద్మశాలి కుల బాంధవులు పరుపతి సంఘాల ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, చేనేత సొసైటీ సభ్యులు శనివారం ఉదయం 10 గంటలకు గోపాల స్వామి సెంటర్లో స్వర్గీయ కొండా లక్ష్మణ్ విగ్రహం వద్దకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, పట్టణ గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, పట్టణ అధ్యక్షుడు డిఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, యువజన అధ్యక్షులు బేతి అశోక్ బాబు, రాష్ట్ర విద్యావిభాగం అధ్యక్షులు నందు చందర్ బాబు, ప్రొఫెసర్ ఎం. సూర్యనారాయణ, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బైరి శ్యామ్ సుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, తాళ్ల సమ్మయ్య, మార్గం ఎల్లయ్య , ఆడెపు వెంకటేశ్వర్లు, కుచన క్రాంతి కుమార్, బైరి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉరుసు నరకాసుర వాద ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నోములు వ్రతాలు చేసుకునేవారు నరకాసుర వధ ఉత్సవాలను తప్పనిసరిగా తిలకించాలని నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ప్రజలను కోరినారు దీపావళి పండుగ సందర్భంగా 58 అడుగుల నరకాసుర విగ్రహముకు బాంబులు అమర్చి ముఖ్య అతిథి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా పేల్చివేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మరుపల్ల రవి, మాట్లాడినారు మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణ టెంటు మైకు కుర్చీలు బ్యారికెట్ సమకూర్తున్నారని శాంతి భద్రతల పరిరక్షణకు ట్రాఫిక్ నియంత్రణకు ఎస్పి శుభం ప్రకాష్ పర్యవేక్షణలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయుచున్నారని ఇటువంటి దైవిక కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఉర్సు ప్రతాప్ నగర్ నుండి శ్రీకృష్ణ సత్యభామ వేషధారణతో డప్పు చప్పులతో బయలుదేరి ప్రాంగణమునకు చేరుకుంటుంది ఇట్టి నరకాసుర వద ఉత్సవాలకు ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మేయర్ గుండు సుధారాణి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిప్యూటీ మేయర్



రిజ్వాన షమీం,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ,భద్రకాళి శేషయ్య , డిసిపి రాయల ప్రభాకర్, ఏ ఎస్ పి శుభం ప్రకాష్, ఆర్డిఓ ఎంఆర్ఓ ఇక్బాల్ స్థానిక కార్పొరేటర్లు పాల్గొంటారు ఇట్టి పత్రికా విలేకరుల సమావేశంలో నరకాసుర వధ ప్రతినిధులు కనుకుంట్ల రవి మరుపల్ల గౌతం, అవునూ రి రామ్మూర్తి, వనం మధు, దూడే బాల, కొమురెల్లి వనం కుమార్, శెట్టి మోహన్, అన్న కుమారస్వామి టం టం నరసింహ మాటేటి శ్యామ్ కుండే రాజు ఆవునూరి ఐలేశం, సభ్యులు గౌడ రామ్ కొమ్ము రాజు కాటం సతీష్ పొలం రంజిత్ ద్రౌపది సురేష్ పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న

ధరణి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ముడుంబై వేంకటాచార్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నర్సంపేట ఆలయ కార్యవర్గ ప్రముఖుల సమావేశంలో ముఖ్య అతిథిగా ధరణి శ్రీ ఫౌండేషన్ సనాతన ధర్మ పరిరక్షణ సేవాసమితి చైర్మన్ శ్రీ ముడుంబై వేంకటాచార్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులు వాస్తు విషయాలు కమిటీ వారితో చర్చించి తగు సూచనలు ఇచ్చారు, కాంట్రాక్టర్ రాజు మా సూచనలు పాటిస్తూ వాస్తు ప్రకారం దేవాలయ నిర్మాణంలో ప్రతి పనిలో శ్రద్ధతో పని చేస్తున్న రాజుగారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతు సనాతన ధర్మాన్ని అభివృద్ధి చేయాలని ఇందుకు వేద పాఠశాలలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని దాని ద్వారా వేదము, అర్చకత్వం ,పౌరోహిత్యం, జ్యోతిష్యము, అష్టాదశ పురాణములు నేర్పించి నిష్టాతులను . తయారు చేయాలనే సంకల్పముతో ధరణి శ్రీ ఫౌండేషన్ ముందుకు వచ్చింది వేద పాఠశాల ఏర్పాటుకు స్థల సేకరణ హైదరాబాద్ వరంగల్ మధ్య ప్రధాన రహదారి భూ విరాళ సేకరణ నిమిత్తమై ఒక ఎకరం స్థలం అవసరమున్నందున 1 గజమునకు 1250 చొప్పున 5 గజములకు తక్కువ కాకుండా ధన రూపములో చెల్లించిన వారికి అశ్వమేధ యాగం చేసిన ఫలితాన్ని మరియు పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని శాస్త్రం చెప్తుంది కావున తాము భూదానం చేయండి



ఫలితాన్ని పొందండి మీ పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి కలుగచేయండి ఈవిధంగా భక్తులకు తెలియజేశారు అట్టి వివరములు తెలియచేసె కరపత్రాన్ని దేవాలయ కమిటీ మరియు వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులు సమక్షంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో . ధరణి సంస్థ అధ్యక్షులు చందనవెల్లి నరసింహారావు సభ్యులు శ్రవణ్ కుమార్ ఆలయ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్ కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్ సింగిరిగొండ రవీందర్ రామగోని సుధాకర్ చింతల నిరంజన్ బండారు దామోదర్ ఆలయ అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు టీటీడీ ధర్మ ప్రచార సంస్థ వరంగల్ ఇంచార్జ్ ఆర్ కృష్ణమూర్తి వికాస తరంగిణి కార్యదర్శి రంగనాథస్వామి, రేణుక మరియు మహిళలు విటి సభ్యులు, ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు, భూ దాతలు వివరాలకు 9885363710 సంప్రదించగలరు.

# ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు. వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ డేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని, దీనితో వారి వకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి పట్టణ సామర్థ్యాన్ని తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు. క్రీడల కొరకు వాలీబాల్ బాస్కెట్బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ రమేష్, టిఈడబ్ల్యుఐడిసి డిఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎం ఈ ఓ శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 27 వ డివిజన్ లింగాల వెంకటరామయ్య నగర్, ఎల్వీఆర్ నగర్ పరిశీలించిన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం 27 డివిజన్ పరిధిలోని లింగాల వెంకటరామయ్య నగర్ %ూు=% నగర్ కొండా పటేల్ కాలనీ గుడిసె వాసులు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ గారిని కలిసి స్థానిక సమస్యల గురించి తెలియజేశారు, కాలనీలో గత 20 సంవత్సరాలు నుండి సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు లేక ప్రజలందరూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని సత్వరమే అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరారు, స్థానిక కార్పొరేటర్ స్పందిస్తూ మీ సమస్యలన్నీ త్వరగా స్థానిక శాసనసభ్యులు కొండా సురేఖ కి తెలియజేసి అతి త్వరలో మీ సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తొగరు లక్ష్మి, చింతం స్వరూప, మిట్టగడుపుల ఈశ్వర, పూల రేణుక, గోల్కొండ భద్రమ్మ, ఉపేంద్రమ్మ, ఏనుగ శైలజ ,సరిత, చేలుకల రాజు తదితరులు పాల్గొన్నారు



# జింక్ ఫుడ్ పై అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి 32 డివిజన్ కమ్యూనిటీ హాలు నం దు పోషణ మాసం ముగింపు సందర్భంగా హక్కుదారులకు జింకు ఫుడ్డు పిల్లలు, పెద్దలు తీసుకోకుడదనిదని తీసుకోవలసినవీ చిరుధాన్యాలైన పొట్టు దినుసులు పెసర్లు బొబ్బర్లు శనగలు మినుములు మిల్లెట్స్ రాగులు సజ్జలు కొర్రలు సామలు దంపుడు బియ్యం తీసుకోవాలని తెలిపారు పిల్లలకు కూడా ఇవే ఆహారపు అలవాట్లను నేర్పాలని తెలిపారు మనం తీసుకుంటున్న హారంతో పాటు మన. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమని తెలిపారు అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి అన్న ప్రాసన అక్షరాభ్యాసము చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎమ్స్ కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్లు రాధా సరిత స్వరూప విజయలక్ష్మి శ్రీలత కళ్యాణి సునీత సుకన్య జ్యోత కమల ఆయాలు సునీత కవిత మాధవి శారద పద్మ రజిని తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల బంద్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు

బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం రోజున నిర్వహించబోయే బీసీ జేఏసీ బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది,, అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డిని ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి ని బీసీ జేఏసీ నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లు దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తుమ్మెల శోభారాణిగారు బిసి జేఏసీ నాయకులు కలిసి మద్దతు ఇవ్వగలరని కోరడం జరిగింది, భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పడం జరిగింది, ఇందులో పాల్గొన్న బిజెపి నాయకులు నాను నాయక్ , వలబోజు శ్రీనివాస్ , అరణ్య రెడ్డి , సంద్ర మధు , కూతురు రాజు, అల్లం మల్లికార్జున , పిట్టల రమేష్ ,జగదీశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జేఏసి ఆధ్వర్యంలో అఖిలపక్షం మద్దతుతో వేములవాడ బంధుకు పిలుపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందడం లేదని అమలు కావడం లేదని బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం లేదని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు పోరాటాలు చేస్తుండగా ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టగా రాష్ట్ర జనాభాలో బీసీలు 57.6 శాతం ఉన్నట్లుగా తేలడంతో బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో అఖిలపక్షం ఏకగ్రీవంగా రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ ఆమోదంతో,పార్లమెంట్లో ఆమోదం పొందుటకు షెడ్యూల్ 9 లో చేర్చుటకు గాను పంపిన రెండు బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని, పంచాయతీ రాజ్ చట్టం, పురపాలక చట్టాన్ని సవరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మరల అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదకై పంపిన ఆర్డినెన్స్ లు పెండింగ్లో ఉండడంతో సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్లు మించరాధన్న షరతులను,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 ద్వార సవరించి రిజర్వేషన్లను 42 శాతం కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,ఈ రోజు మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన బీసీ జేఏసీ మరియు అఖిలపక్షం నేతల సమావేశంలో బీసీ నేతలు పొలాస నరేందర్ సుప్రీం కోర్టులో కేసులు వేయగా కోర్టులు విచారణ జరిపి జీవో 9 పైన నోటిఫికేషన్ పైన "స్టే"విధిస్తూ తీర్పు నివ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బీసీ జేఏసి పిలుపు మేరకు అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బందుకు పిలుపు నివ్వడం జరిగిందని,ఇట్టి బందులో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు,అన్ని వర్గాల వారు పాల్గొని వేములవాడ బంధు విజయవంతం చేయాలని నేతలు



పిలుపునిచ్చారు.రేపటి బంధుకు వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, హెూటళ్ళు,సినిమా థియేటర్లు, చిరు వ్యాపారులు బంధు పాటించి ,సహకరించి, బంధును విజయవంతం చేయాలని బీసీ నేతలు,అఖిలపక్షం నేతలు వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్, బొజ్జ కనుకయ్య ఇప్పపూల అజయ్,బత్తుల మహేందర్ యాదవ్ రాపెల్లి శ్రీధర్ కొండ కనుకయ్య రామతీర్తపు రాజు నిమ్మశెట్టి విజయ్ నరాల శేఖర్,నీలం శేఖర్, సిహెచ్.రామస్వామి గౌడ్,వాసం మల్లేష్ యాదవ్, ఇళ్ళందుల వెంకటేష్,నామాల పోశెట్టి,ఉయ్యాల భూమయ్య గౌడ్, పొనిశెట్టి శంకర్, చకినాల అంజయ్య, తూము రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని, తిప్పాపూర్ గోశాల లో రైతులకు ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల లో రైతులకు ఉచిత కోడెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై రైతులకు కోడెలను పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయాలలో స్వామి వారికి కోడెను కట్టే, సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతులు కోడెలను చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, రైతులకు పంపిణీ చేసిన కోడెలను అప్పుడు అప్పుడు చెక్ చేస్తున్నామని అన్నారు కోడెలను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుందని 40 ఎకరాల విస్తీర్ణంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే వారు పాలు మరిచిన తర్వాత కోడెలను అందజేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరిత జిల్లా సంబంధించిన అధికారులు వెటర్నరీ జిల్లా అధికారులు వేములవాడ రాజన్న ఆలయ అధికారులు వెటర్నరీ డాక్టర్ అభిలాష్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గౌతమ్ స్కూల్స్‌లో ముందస్తు దీపావళి సంబరాలు

### విద్యార్థులకు భద్రతా ప్రమాణాలపై అవగాహన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.దీపావళి వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా టపాసులు పేల్చి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉల్లాసంగా సంబరాలు జరుపుకున్నారు రంగుల కాంతులు బాణసంచా శబ్దాలతో వాతావరణం పండుగ వాతావరణాన్ని తలపించిందిఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ముఖ్యంగా, టపాసులు పేల్చే సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాల గురించి ఉపాధ్యాయులు వివరంగా వివరించారు. సురక్షితమైన రీతిలో దీపావళిని జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్, ప్రిన్సిపాల్ హరికిషన్ తో పాటు ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రూప్ 2 నుండి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి కోట అరుణ్ కుమార్...

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:



కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన కోట అరుణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ద్వారాఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోట అరుణ్ కుమార్ బాల్య ,విద్యాభ్యాసం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మికుంటలో కొనసాగింది . తదనంతరం ఉన్నత విద్యాభ్యాసం , బి.టెక్ పూర్తి చేసి,పోటీపరీక్షలకు సన్నదం అయి మొదటగా 2018 లో వెలువడిన పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి,మళ్ళీ 2020 లో నుండి ప్రిపరేషన్ సాగిస్తూ ఈ మధ్యలో వెలువడిన గ్రూప్ 2 లో 161 ర్యాంక్ తో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా,గ్రూప్ 3 లో 468 ర్యాంక్ తో,గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించారు.గ్రూప్ 1 లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ,మెయిన్స్ లో ఆశించిన ఫలితాలు రాలేదు. రానున్న రోజుల్లో గ్రూప్1,సివిల్స్ లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కోట అరుణ్ కుమార్ కృషి చేస్తున్నారు. ఈ విజయం సాధించడంలో నా తల్లిదండ్రులు,నా కుటుంబ సభ్యులు,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో అలవర్చిన క్రమశిక్షణ, దేశభక్తితో, సమాజానికి సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు కొనసాగుతున్నానని కోట అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు విధింపు

### ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ఈ రోజు ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులపై విచారణ జరిపిన ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఎం. సుష్మ గారు, 4 మంది నిందితులకు ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్ష మరియు ?1100/- జరిమానా విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించబడింది.



# 21న.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫొరం తరపున తెలంగాణ ఉద్యమ కారులకి తెలంగాణ ఉద్యమ కళాకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మన అభ్యర్థి సీనియర్ ఉద్యమకారుడు జూబ్లీహిల్స్ వాసి ఐన శ్రీ.బి. ఇంద్ర కుమార్ ను పొటికి నిలుపుతున్నట్లు పోచెట్టి తెలిపారు. ఈనెల 21న మంగళవారం రోజున నామినేషన్ దాఖలు చేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు మహిళా కళాకారిని మనులు అందరూ హాజరై మన తెలంగాణ ఉద్యమ కారుల కళాకారుల సత్తా ఐక్యతను బలంగా చాటాలని కోరుతూ 33 జిల్లాలలోని అధ్యక్షులు కన్వీనర్లు కోకన్వీనర్లు మండల కన్వీనర్లు అధ్యక్షులు కోఆర్డినేటర్లు ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యత తీసుకొని తేదీ 21 మంగళవారం రోజున ఉదయం 10 గంటల వరకు స్థలం యూసుగూడలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకోవాలని కోరుచున్నాము అక్కడి నుండి ర్యాలీగా తరలి వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, కాజీపేట మండల కన్వీనర్ నాగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ మహేష్

### వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి...

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...



కామారెడ్డి పట్టణంలో స్కూల్ వాహనాలు నడిపే డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ స్కూల్ బస్ డ్రైవర్ మద్యం సేవించి నడిపించిన వారిపై కేసులు నమోదు చేయబండని మరియు వారి యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి స్కూల్ పిల్లల వాహనాలు, స్కూల్ పిల్లల ఆటోలను నడపకూడదని,ట్రాఫిక్ నిబంధనలు వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు..

# బీసీ 42% శాతం చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం

### తెలంగాణ బందును విజయ వంతం చేద్దాం

### చందుర్తి బీసీ మండల నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మరియు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రిజర్వేషన్ల అమలుకై తెలంగాణ బంద్ నేపథ్యంలో హెూటల్లు కిరాణా షాపులు విద్యాసంస్థలు ఈ బందుకు సహకరించి విజయవంతం చేయాలని అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42%. రిజర్వేషన్ కల్పిస్తూ జి.ఓ.9 ను ఇచ్చి దాదాపు 2.5 కోట్లు బీసీ లను మభ్యపెడుతున్నది. అందులో చిత్త శుద్ధి మచ్చుకైనా లేదు చిత్త శుద్ధి ఉంటే రాజ్యంగంలోని 9వ షిక్యూల్లో చేర్చాలని అందుకు ఢిల్లీ వేడికాగా కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం - ఇక బీజేపీ వాళ్ళు ప్రధాని మోడీ కూడా బీసీ అని చెప్పడం మినహా బీసీ లకు రిజర్వేషన్ విషయంలో ఇప్పటి వరకు చేసింది శూన్యం. ఇప్పటికైనా కాంగ్రెస్ బీజేపీ పార్టీలు బీసీ ఓట్లు వేసే యంత్రాలుగా కాకుండా, వాళ్ళు విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్య మరియు ఉద్యోగ మరియు చట్టసభలలో 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండు



చేస్తూన్నా అందుకు 18 న శనివారం రోజున బీసీ లు అంత ఏకమై తెలంగాణ బందును విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాము చందుర్తి బీసీ నాయకులుచిలుక పెంటయ్య బైరగోని రమేష్ ఈర్లపల్లి రాజు తిప్పని శ్రీనివాస్ మరాటి మల్లీక్ సిరికొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే ...?

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:




ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నియోజకవర్గంలోనీ ప్రజల సమస్యలను గాలికి వదిలేశాడని చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ఈరోజు స్థానిక మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చొప్పదండి మండల కేంద్రంలో అసంపూర్తి సెంట్రల్ లైటింగ్ పనులతో వాహనదారులు మరియు స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే సత్యం మాత్రం పనులు పరిష్కరించడంలో విఫలం అయ్యారని ఎద్దేవా చేశారు. గంగాధర చిరకాల స్వప్నం డిగ్రీ కాలేజ్. కానీ ఎమ్మెల్యే సత్యం మాత్రం తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్న, గంగాధర ప్రజల కళ కలగానే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామడుగు మోతె వాగు బ్రిడ్జి అప్రోచు రోడ్డు పనులన్ని ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే మిగిలి ఉందని అంటూ ఆయన ఎమ్మెల్యే తీరు పట్ల విషాదం వ్యక్తం చేశారు. మల్యాల, కొడిమ్యాల, బోయిన్పల్లి ప్రజల సమస్యల పట్ల మొహం చాటేసి, హైదరాబాద్ కి పరిమితమైన ఎమ్మెల్యే తీరును నియోజకవర్గ ప్రజలు ఎండగట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆయన జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో రవీందర్, వెంకటేష్, కొమురయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ఏఐసీసీ అబ్జర్వర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శుక్రవారం ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ వి మన్నే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు ఇచ్చట కాంగ్రెస్ నాయకులు ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బూర ప్రభాకర్ తల్లి బూర భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియ జేశారు వారి వెంట మాజీ సర్పంచ్ స్వయంప్రభ, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు బూర బాబు, మ్యాకల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య, ముడికే కొండస్వామి , రుద్రవేని రవికుమార్ బూర ప్రదీప్, గొనేల శ్రీనివాస్, గొనెల రాజు, బూర సుమన్, బూర రాజు, బూర సుల్తాన్, సుంకరి పోచయ్య, బొల్గం సత్తయ్య, మైలారం తిరుపతి, ముడికె అంజి తదితరులు ఉన్నారు.

# బంద్ తో బీసీల తడాఖా చూపిస్తాం

- బీసీ జేఎసి సమావేశంలో నిర్ణయం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నేడు జరగబోయే బీసీ జేఏసీ బంద్ లో సబ్బండ వర్గాలు పాల్గొని బంద్ ని విజయవంతం చేయాలని కోరారు విద్యా,కిరాణా,వాణిజ్య,వర్తక,ఆటో సంఘాలందరినీ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని కోరడం జరిగిందన్నారు.జిల్లా లోని అన్ని మండల కేంద్రాల్లో బంద్ పాటించి గ్రామ స్థాయి నుండి జిల్లా వరకు నిరసనలు తెలిపి బీసీ ల ఐక్యత చాటాలన్నారు. అదనపు కలెక్టర్,డీఈఓ, ఎన్జీవో, టీఎన్జీవో, సంఘాల జిల్లా అధ్యక్షులకు మద్దతు కోరుతూ వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. మెమెంతో మాకంత అనే నినాదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో సాధించే వరకు నిరంతరం ఉద్యమిస్తామని,ఈ బంద్ ధ్వారా బీసీ ల సత్తా ఏందో ఢిల్లీకి షెక తగిలేలా నిరూపిస్తామని పేర్కొన్నారు. రేపటి బంద్ కోసం ఉద్యమ స్ఫూర్తి తో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు మరియు కాంగ్రెస్,బీఆర్ఎస్,టీజేఎస్,సీపీఐ,సీపీఎం,సీపీఎంఎల్, ప్రజాపంత్, నాయకులు పాల్గొని విజయవంతం కోసం ప్రణాళికా రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీల నాగరాజు, ముదిరాజ్,కుంబాల లక్ష్మణ్ యాదవ్,శివరాములు,పండ్ల రాజు,కుంబాల రవి,నాగరాజ్ గౌడ్,మార్కంటి భూమన్న,కొత్తపల్లి మల్లన్న,గైని శ్రీనివాస్ గౌడ్,కన్నయ్య,గణేష్ నాయక్,చింతల శంకర్,బాను,రాజయ్య,సాయి కృష్ణ,రాజీవ్,రాజేందర్,గోవర్ధన్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎల్లారెడ్డి

ఎమ్మెల్యే మదన్ మోహన్

"బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు!"

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ మదన్ మోహన్ పిలుపుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు (2025 అక్టోబర్ 18, శనివారం) ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ రావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన పూర్తి సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. బీసీల హక్కుల కోసం, 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని విధాలుగా పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు.ముఖ్య అంశాలు: రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల వంటి ముఖ్యమైన సామాజిక అంశాల విషయంలో రాజకీయాలు పక్కన పెట్టి, పార్టీలకతీతంగా అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మదన్ మోహన్ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన బీసీలకు సముచిత స్థానం కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. కేంద్రానికి కనువిప్పు కలగాలి బీసీ బంద్ విజయవంతం కావడం ద్వారా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన ఆకాంక్షించారు. బీసీల సమస్యల పట్ల కేంద్రం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.బంద్‌లో పాల్గొనాలని పిలుపు:బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ చారిత్రక బంద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ కోరారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పెద్దఎత్తున ఈ బంద్‌లో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈ బంద్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# మందమర్రిలో ఏరియా స్థాయి సమీక్ష సమావేశం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిఎం ఎన్. రాధాకృష్ణ ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, హెల్త్ కార్డులు, ఉద్యోగుల గైర్హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాక్రిష్ణ మాట్లాడుతు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగరాదని, జీరో పెండెన్సీ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియాను సందర్శించిన జిఎం హెచ్.ఆర్.డి వెంకటరమణా రెడ్డిని జిఎం ఎన్ రాధాక్రిష్ణ ఘనంగా సన్మానించారు. 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న వెంకటరమణా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థలో మానవ వనరుల అభివృద్ధికి వెంకటరమణా రెడ్డి ఎంతో కృషి చేశారని, సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసి సంస్థ పురోగతికి కృషి చేశారని కొనియాడారు. సంస్థలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు ఉద్యోగులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి నూతన సాంకేతిక విధానాన్ని శిక్షణ తరగతులలో నేర్పించి రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి తమ వంతు పాత్ర పోషించారని అన్నారు. పదవి విరమణ అనంతరం వెంకటరమణా రెడ్డి, వారి కుటుంబ సభ్యులు శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ఆశీస్సులతో నిండి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ జిఎం విజయ ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్, విటిసి మేనేజర్ శంకర్, పర్చేస్ అధికారి బాబు, సీనియర్ పి.ఓ సందీప్, సీనియర్ పిఓ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు :- పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

హైదరాబాద్లోని వి.ఆర్.సి కన్వెన్షన్ లో నాగిరెడ్డి పేట్ మాజీ జెడ్పిటిసి విఠల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో ఇతర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన. మన డా. పైడి ఎల్లారెడ్డి



# బీసీ సంఘాల నాయకులకు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ పక్షాన మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు కంది పద్మారావు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**



18 నాడు రాష్ట్ర బందుకు ఎమ్మార్పీఎస్ పక్షాన మా యొక్క సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము అని కంది పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తెలిపారు.

# ఏకలవ్య పాఠశాల సమస్యలపై ఎంపీడీవో పరిశీలన

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ఏకలవ్య పాఠశాల నెలకొన్న సమస్యలపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ధర్మారావు లబ్బూరు ఏకలవ్యలో పర్యటించి నీటి సమస్యల కొరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితులపై ఆరాతీశారు. పాఠశాల యాజమాన్యంతో కలసి నీటి వనరులను పరిశీలించిన ఆయన పాఠశాలకు నీటి సమస్య పరిష్కరించుటకు ఉన్నత అధికారుల దృష్టికి నివేదిక అందిస్తామన్నారు. పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ట్యాంకర్ లోనే నీటిని విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్ గారితో అన్నారు. ఈ సందర్భంగా జగబంధు మాట్లాడుతూ.. నేటి సమస్య పరిష్కారానికి జిల్లా పరిషత్ నిధులు కేటాయించుటకు ప్రయత్ని స్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్,జోలపుట్టు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, మాజీ సర్పంచ్ రామస్వామి, వైసిపి జిల్లా కోఆర్డినేటర్ జగబంధు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై యువతకు అవగాహన తప్పనిసరి. ఎస్. ఐ. కే.పాపి నాయుడు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

యువత సైబర్ నేరాలపై, రోడ్డు భద్రతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై కే. పాపి నాయుడు గిరిజని యువతకు సూచించారు. మండలంలోని శుక్రవారం అరకు వారపు సంత బయలులో ద్విచక్ర వాహనాల నుండి ఆటో జీపు నడిపే యువతకు రోడ్డు భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్క యువత సైబర్ నేరాలపై రోడ్ సేఫ్టీ పై అవగాహనపరుచుకోవాలని ఆయన చెప్పారు. అటువంటి అవగాహనలు అలవర్చుకోకపోతే భవిష్యత్తులో చట్టరీత్య నేరస్తులుగా సమాజంలో ఉండాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.




# తాటి చెట్టు పడి ఒక వ్యక్తి తీవ్ర గాయాలు

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

తాటి చెట్టు పడి ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ సంఘటన మాడుగుల మండలం వీరవల్లి లో జరిగింది. విద్యుత్ పనుల నిమిత్తం మాడుగుల మండలం వీరవెల్లి. గొటివాడ మధ్యలో శుక్రవారం చెట్లు నరుకుతుండగా వీరవిల్లి గ్రామానికి చెందిన బైన రామకృష్ణ, నాగభూషణం పల్సర్ బైక్ పై గోటివాడ అగ్రహారం వెళ్తుండగా మార్గమధ్యంలో కొడుతున్న తాటిచెట్టు బైక్ పై పడింది. దీంతో బైక్ డ్రైవ్ చేస్తున్న బైన రామకృష్ణ నడుము విరిగిపోగా వెనుక కూర్చున్న నాగభూషణకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో తీవ్రంగా గాయపడిన రామకృష్ణను అత్యవసర చికిత్య కై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.



# బాల్య వివాహాలు కలిగే అనర్ధాలు పై అవగాహన కార్యక్రమం.

**మార్కాపురం సెప్టెంబర్ 17 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం పట్టణ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలో బాల్య వివాహాలు మరియు వాటి వల్ల కలిగే అనర్ధాలు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి మరియు గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తల గురించి ఆసుపత్రిలో ప్రసవాలు యొక్క ప్రాధాన్యత, పిల్లలకు వ్యాధినిరోధక టీకాల ప్రాధాన్యత ,అసంక్రమిక వ్యాధులు అయినటువంటి మలేరియా డెంగు చికెన్ గునియా బోదకాలు మెదడు వాపు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అసంక్రమిక వ్యాధులైన క్యాన్సరు బిపి షుగరు వ్యాధుల గురించి సమగ్రమైన అవగాహనను ఐ ఈ సి మెటీరియల్ ద్వారా ఆరోగ్య విద్యను ప్రజలకు బోధించుట జరిగినది .బృంద సమూహంగా ర్యాలీ నిర్వహించడమైనది .చిన్న వయసులో కిషోర్ బాలికలకు వివాహాలు జరపడం వలన కలిగే అనర్ధాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలందరికీ ప్రత్యేక శిక్షణ ద్వారా ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి బి శ్రీకాంత్ మరియు ఆరోగ్య సిబ్బంది టి వసుమతి పి అరుణ కుమారి డి అనసూయఎం కాశయ్య ఎం సత్యనారాయణ సంధ్యారాణి ఆశాలు లీలావతి శ్రీలక్ష్మి అంగన్వాడి కార్యకర్త వెంకటమ్మ ఆయా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బీసీ సంఘాల బంధుకు సంపూర్ణ మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**



తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వర్గాల హక్కులు, రిజర్వేషన్లు మరియు సామాజిక న్యాయం సాధన కోసం బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బంద్‌కు (%ధీుఅనస్త్ర%) ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.మద్దతు ప్రకటన వివరాలు: లి వ్యక్తిగత మరియు సంఘం మద్దతు: వెల్లుట్ల సంతోష్ కుమార్ కేవలం వ్యక్తిగతంగానే కాక, ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువ నాయకుడిగా బీసీల ఐక్య పోరాటానికి తమ పూర్తి సంఘీభావాన్ని తెలిపారు. బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం తరఫున ఈ మద్దతు ప్రకటించడం ద్వారా, బంద్‌కు మరింత బలం చేకూరింది. లి బంద్ లక్ష్యం: ఈ బంద్ ప్రధానంగా బీసీలకు చట్ట సభలలో (%గాంంవఎశ్రీఎ డ ాఖుతీశ్రీఋుఎవత్%) మరియు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌ను లేదా ఇతర కీలకమైన బీసీల సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగింది. లి ప్రభుత్వానికి విజ్ఞప్తి: బీసీల చిరకాల డిమాండ్లను వెంటనే పరిగణలోకి తీసుకుని, రాజ్యాంగపరమైన న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం కేవలం హామీలకు పరిమితం కాకుండా, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లి బీసీల ఐక్యతకు పిలుపు: బంద్‌ను విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని బీసీ ఉప కులాలు, సంఘాలు, విద్యార్థి మరియు యువజన సంఘాలు ఏకమై ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీల ఐక్యత ద్వారా మాత్రమే హక్కులను సాధించుకోగలమని ఆయన స్పష్టం చేశారు. లి క్షేత్ర స్థాయి కార్యాచరణ: బంద్ సందర్భంగా తమ సంఘం కార్యకర్తలు, యువ నాయకులు క్షేత్ర స్థాయిలో నిరసనలలో, ధర్నాలలో పాల్గొని, బంద్‌ను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.రాజకీయ మరియు సామాజిక ప్రాధాన్యత:ఒక ప్రధాన బీసీ కుల సంఘం యువ నాయకుడు ఈ బంద్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా, బీసీల పోరాటానికి మరింత రాజకీయ ప్రాధాన్యత లభించింది. వెల్లుట్ల సంతోష్ కుమార్ వంటి యువ నాయకుల మద్దతు, బీసీల ఉద్యమానికి నూతన ఉత్తేజాన్ని, దిశానిర్దేశాన్ని ఇస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇది బీసీ వర్గాల ఐక్యతను చాటిచెప్పడంతో పాటు, ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఒత్తిడి పెంచడానికి ఉపకరిస్తుంది.




# ఆకట్టుకోలేక పోయిన తెలుసు కదా..మూవీ

'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు. వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాథ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీయార్థంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్స్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.

# సామ్రాజ్యం ప్రోమో విడుదల చేసిన ఎన్టీఆర్

తమిళ అగ్ర హీరో శిలంబరసన్ టీఆర్ అలియాస్ శింబు హీరోగా జాతీయ అవార్డు దర్శకుడు, క్రియేటివ్ జీనియస్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న చిత్రం అరసన్. తెలుగులో సామ్రాజ్యం పేరుతో రానుంది. తాజాగా ఈ చిత్రం ప్రోమోను యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా శుక్రవారం ఉదయం విడుదల చేశారు. ఇంకా షూటింగ్ పూర్తిగా పట్టాలెక్కని ఈ చిత్రం ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ కథతో రూపొందుతుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా విడుదల చేసిన ప్రోమో 4 నిమిషాలకు పైగా ఉండడమే గాక చూస్తే చాలా రా అండ్ రస్టిక్ లాగా ఉంది. హాత్యా నేరం అభియోగంతో కోర్టుకు వచ్చిన హీరో జడ్జి ముందు నాకేమీ తెలియదు నన్ను ఇరికించారు అని చెబుతూనే మరో వైపు యంగ్ హీరో ముగ్గురిని నరికి చేతులు కడిగే సన్నివేశాలను ప్రజెంట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగానే ఉంది. ప్రోమో ఆరంభఃలో జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎంట్రీ అతనితో హీరో మాట్లాడే డైలాగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా నా స్టోరీని ఎవరితో చేపిద్దామనుకుంటున్నారు.. ఎన్టీఆర్‌తో చేపించండి కుమ్మేస్తాడు అంటూ శింబ ఉచెప్పే డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. గతంలో వెట్రిమారన్, ధనుష్ కాంబోలో వచ్చిన వడ చెన్నై సినిమాను యూనివర్స్‌గా మార్చి అందులో ఓ పార్ట్‌గా ఈ సినిమాను తీసుకు వస్తున్నారు. ఇదిలాఉంటే ఈ చిత్రంలో సమంత, కీర్తి సురేశ్, సాయి పల్లవిలు ముగ్గురిలో ఇద్దరు కథానాయికలుగా చేయనున్నట్లు తెలుస్తోంది.




# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవిశ్రీప్రసాద్

## కోడై కూస్తున్న సోషల్ మీడియా

బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం.ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.



# సరదాగా సాగే కథతో కె ర్యాంప్

## హీరో కిరణ్ అబ్బవరం వెల్లడి

'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురు వారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా ÷–లకైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు.రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె- ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు.




# 650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్–20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.